ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com




సంపుటి-1 | సంచిక - 86 | గురువారం 25 డిసెంబర్ 2025 | పేజీలు - 8 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

# నీ బిడ్డగా వచ్చా

- ఇప్పటం గ్రామంలో పర్యటించిన డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్..
- ఇండ్ల నాగేశ్వరమ్మ నివాసానికి వెళ్లి పరామర్శ..
- కొత్తబట్టలు పెట్టి, 50వేల చెక్కు అందచేత ..
- వికలాంగ మనవడికి లక్ష చెక్కు అందించిన పవన్..



**గుంటూరు, డిసెంబర్ 24:**
గ్రామస్థురాలు ఇండ్ల నాగేశ్వరమ్మకు ఇచ్చిన హామీ మేరకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జిల్లాలోని ఇప్పటం గ్రామంలో బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా వృద్ధురాలు ఇండ్ల నాగేశ్వరమ్మ నివాసానికి వెళ్లి ఆమెను పరామర్శించారు. నీ బిడ్డగా నీ ఇంటికి వచ్చానంటూ నాగేశ్వరమ్మ కాళ్లకు పవన్ నమస్కరించారు. ఆపై వృద్ధురాలికి కొత్త బట్టలు ఇవ్వడంతో పాటు రూ.50 వేల నగదు, వికలాంగుడైన ఆమె మనవడికి లక్ష రూపాయలను డిప్యూటీ సీఎం అందజేశారు. అంతే కాకుండా పవన్ కళ్యాణ్ తన ఎమ్మెల్యే జీతం నుంచి (మిగతా 2లో)

## అంతరిక్షంలోకి
# బాహుబలి

- మరో మైలురాయిని అందుకున్న ఇస్రో...
- బాహుబలి రాకెట్ ప్రయోగం విజయవంతం.. ఇస్రో ప్రయోగంతో బలమైన పునాదులు..
- అంతరిక్షంలో ప్రపంచ సహకారంతో ముందుడుగు...
- బ్లూ బర్డ్ బ్లాక్ 2 ఇస్రో విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశం..
- అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టామన్న ఇస్రో చైర్మన్..
- ఇస్రోకు ప్రధాని మోడీ అభినందనలు..
- చంద్రబాబు, లోకేశ్ అభినందనలు...



**తిరుపతి, డిసెంబర్ 24 :**
భారత అంతరిక్ష పరిశోధాన సంస్థ ఇస్రో మరో మైలురాయిని చేరింది. శ్రీహరి కోటలో బాహుబలి రాకెట్ ప్రయోగం విజయవంతం అయ్యింది. అమెరికాకు చెందిన భారీ కమ్యూనికేషన్ శాటిలైట్ బ్లూ బర్డ్ బ్లాక్-2ను ఈ రాకెట్ విజయవంతంగా నింగిలోకి తీసుకెళ్లింది. తొలిసారిగా ఇంతటి భారీ ఉపగ్రహాన్ని ఇస్రో నింగిలోకి పంపింది. కేవలం 15 నిమిషాల్లోనే బ్లూబర్డ్ ప్రయోగం విజయవంతమైంది. అమెరికాకు చెందిన ఏఎస్టీ స్పేస్ మొబైల్ సంస్థతో కలిసి ఇస్రో ఈ ప్రయోగం నిర్వహించింది. ప్రపంచంలో ఎక్కడి నుంచైనా 4.జి, 5జి సేవలను బ్లూ బార్డ్ బ్లాక్-2 అందించనుంది. ఎల్వీఎం 3 రాకెట్ సిరీస్‌లో ఇది 9వ ప్రయోగం. ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ నారాయణన్ మాట్లాడుతూ.. బాహుబలి ప్రయోగం విజయవంతమైందన్నారు. ఎల్వీఎంప్రయోగాల్లో సంపూర్ణ విజయాలు సాధిస్తున్నా మని తెలిపారు. అతి తక్కువ సమయంలో రాకెట్ రూపొందించి విజయవంతం చేశామన్నారు. అమెరికన్ కస్టమర్ కోసం ప్రయోగం చేపట్టామని చెప్పారు. ప్రపంచంలో అత్యుత్తమ ప్రయోగాల్లో ఇది ఒకటన్నారు. 34 దేశాలకు ఇస్రో సేవలందిస్తోందని అన్నారు. గగన్‌యాన్ కోసం ఈ ప్రయోగం మరింత ఆత్మవిశ్వాసం కలిగిస్తోందని తెలిపారు. ఇస్రోపై అమెరికా పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టామని ఇస్రో చైర్మన్ తెలిపారు. ఈ ప్రయోగం ఇస్రోకి చారిత్రాత్మకమైన విజయమన్నారు. వాణిజ్య మిగతా 2లో

## జగన్‌కు జ్వరం
### పలు కార్యక్రమాలు రద్దు



**తాడేపల్లి, డిసెంబర్ 22 :**
వైసిపి అధినేత వైఎస్.జగన్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. జ్వరంతో బాధపడుతున్న కారణంగా డాక్టర్ల సూచన మేరకు బుధవారం కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు. ఈ మేరకు వైసిపి ఎక్స్ వేదికగా ఈ ప్రకటనను విడుదల చేసింది. పులివెందుల పర్యటనలో భాగంగా వైఎస్ జగన్ ఇడుపులపాయలో ప్రార్థనల్లో పాల్గొనాల్సి ఉంది. అలాగే, మధ్యాహ్నం పులివెందుల క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండాల్సి ఉండగా, అనారోగ్యం కారణంగా ఈ కార్యక్రమాలు రద్దయ్యాయి. క్రిస్మస్ సందర్భంగా గురువారం పులివెందుల సీఎస్ఐ చర్చి క్రిస్టమస్ వేడుకల్లో వైఎస్ జగన్ పాల్గొనే అవకాశం ఉంది.

## తెలుగు రాష్ట్రాల్లో
# చలి..చలీ...

తెలుగు రాష్ట్రాలను చలి పులి భయపెడుతోంది. ఎముకలు కొరికే చలితో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. వైరల్ రోగాలు పెచ్చు మీరి విలయతాండవం చేస్తున్నాయి. జలుబు, దగ్గు, జ్వరాలతో జనం అల్లాడిపోతున్నారు. రాత్రి పూట పరిస్థితి దారుణంగా తయారు అవుతోంది. ఉష్ణోగ్రతలు అత్యల్పంగా 3 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతు న్నాయి. రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని (మిగతా 2లో)

## స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ ద్వారా
# మెరుగైన సేవలు



**అమరావతి, డిసెంబర్ 24 :**
స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ విధానంలో వేగంగా పౌరులకు మెరుగైన సేవలు అందించేలా కార్యాచరణ రూపొందించాలని చంద్రబాబు స్పష్టం చేశారు. సుస్థిరాభివృద్ధితో పాటు స్వర్ణాంధ్ర లక్ష్యాలను సాధించేందుకు నిర్దేశించుకోవాల్సిన అంశాలపై అధికారులతో (మిగతా 2లో)

## హాస్పిటాలిటీ ఇండస్ట్రీకి
# రుషికొండ ప్యాలెస్
### అన్ని విధాలుగా ఆలోచన చేస్తున్నాం...ప్యాలెస్ వినియోగంపై ఉపసంఘం చర్చ

**అమరావతి, డిసెంబర్ 24 :**
విశాఖ రుషికొండ ప్యాలస్‌పై మంత్రి వర్గ ఉపసంఘం సమావేశం జరిగిందని... హాస్పిటాలిటీ ఇండస్ట్రీకి ప్యాలెస్‌ను ఇచ్చే అంశంపై పరిశీలించినట్లు ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. కానీ కొంతమంది హోటల్ కోసం అదనపు స్థలం కావాలని అడిగారని చెప్పారు. రుషికొండ కింద ఉన్న 9 ఎకరాలు స్థలంలో ఏడు ఎకరాలు సీఆర్‌జెడ్ నిబంధనలోకి వస్తాయని.. ఆ 7 ఎకరాల్లో ఎలాంటి నిర్మాణం చేయకూడదన్నారు. తమకు ఇదో సవాల్‌గా మారిందన్నారు. ఎల్లుండి మరోసారి సమావేశం అవనున్నట్లు చెప్పారు. రుషికొండ నిర్మాణాలపై మళ్ళీ నిర్మాణాలు చేసే అవకాశం ఉందని.. పైన రెండు ఫ్లోర్లు వేసుకునే అవకాశం ఉందన్నారు. రుషికొండ చివరి రెండు బ్లాక్‌లు ప్రజలకు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణకు, టూరిస్ట్ అవసరాల కోసం ఉంచుతామని చెప్పారు. తాజ్ గ్రూప్, లీలా హోటల్



గ్రూప్, అట్మాస్ఫియర్ కోర్ వంటి గ్రూప్ హోటల్స్ ముందుకు వచ్చాయని మంత్రి పయ్యవుల కేశవ్ పేర్కొన్నారు. రుషికొండపై ఇప్పుడు తలబద్దలు కొట్టుకోడానికి ఆనాటి ప్రభుత్వమే కారణమని ఏపీ టూరిజం శాఖా మంత్రి కందుల (మిగతా 2లో)

## ఏఐ సాయంతో
# హైటెక్ కాపీయింగ్
### ఎట్టకేలకు పట్టుబడ్డ ఇద్దరు యువకులు
### ఆలస్యంగా వెలుగుచూసిన ఘటన

**హైదరాబాద్, డిసెంబర్ 24:**
ఎఐ సాయంతో నకలు కొట్టబోయి దొరికిన ఓ యువకుడి వ్యవహారం ఆలస్యంగా వెలుగుచూసింది. గతంలో నేరుగా చిట్టీలతో కాపీ కొట్టేవారు. ఇప్పుడు ఎఐ వచ్చింది. ఈ ఎఐ టెక్నాలజీని వాడి పరీక్షల్లో కాపీ కొట్టేద్దామనుకున్న ఇద్దరు యువకులను అధికారులు గుర్తించారు. ఈ ఘటన గత ఆదివారం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో జరిగింది. గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నాన్-టీచింగ్ విభాగంలో జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ ఉద్యోగ నియామకాల కోసం ఇటీవల నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఈ మేరకు ఈ నెల 21వ తేదీన ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు యూనివర్సిటీ క్యాంపస్‌లో రాత పరీక్ష




నిర్వహించారు. ఈ పరీక్షకు హర్యానాకి చెందిన అనిల్ (30) హాజరయ్యాడు. పరీక్ష రాస్తున్న సమయంలో అతని చెవిలో ఉన్న బ్లూటూత్ డివైస్ నుంచి పదేపదే బీప్ సౌండ్ రావడంతో ఇన్విజిలేటర్ కు అనుమానం వచ్చి వెంటనే ఆ యువకుడిని తనిఖీ చేశారు. ఆ సోదాలో అనిల్ షర్ట్‌కు అమర్చిన స్కానర్ డివైస్ బయటపడింది. అనిల్ క్వశ్చన్ పేపర్‌ను (మిగతా 2లో)

## అప్పుడూ , ఇప్పుడూ
# అవే విమర్శలు



**తాడేపల్లి, డిసెంబర్ 24 :**
టీడీపీ, జనసేన పార్టీల అబద్ధపు ప్రచారాలపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో స్పందించారు. ఎక్స్ వేదికగా ఆయన చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. టీడీపీ, జనసేన పార్టీలు అధికారం లోకి రాకముందు కూడా, అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా గత వైసీపీ ప్రభుత్వంపై నిరంతరం ఆరోపణలు చేస్తున్నాయని జగన్ విమర్శించారు. వైసీపీ పాలనలో ఏపీ బ్రాండ్ దెబ్బతిందని, రాష్ట్రం నుంచి పరిశ్రమలు తరలిపోయాయని, పారిశ్రామికవేత్తలు పారిపోయారని, ఎలాంటి పారిశ్రామిక పురోగతి లేదంటూ కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. అయితే, ఈ ఆరోపణలు నిజమైతే రాష్ట్రంలోని తయారీ, పారిశ్రామిక రంగాల (మిగతా 2లో)

# పేదలకు నాణ్యమైన వైద్యంలో రాజీలేదు

- విమర్శలను సమర్ధంగా తిప్పి కొట్టాల్సిందే..
- కేంద్రం మార్గదర్శకాల మేరకు వీజీఎఫ్‌కు నిర్ణయం..
- వైద్య విద్య, వైద్య మౌలిక సదుపాయాల ఏర్పాటులో వెనక్కి తగ్గేదే లేదు..
- బిడ్డర్స్ తో నేరుగా సంప్రదింపులు ..
- దేశవ్యాప్తంగా పీపీపీ విధానం..
- అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు స్పష్టీకరణ

**అమరావతి, డిసెంబర్ 24 :**
ఎదలకు నాణ్యమైన వైద్యంలో రాజీలేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష నిర్వహించిన సీఎం.. పీపీపీ విధానంపై ముందుకేనని తేల్చి చెప్పారు. తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని సూచించారు. కేంద్రం మార్గదర్శకాల మేరకు వీజీఎఫ్‌కు నిర్ణయం తీసుకున్నామన్నారు. వీజీఎఫ్ కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 30 శాతం చొప్పున ఆర్థిక మద్దతు ఉంటుందని తెలిపారు. టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్‌లో మెడికల్ కాలేజీల వ్యవహారం కూటమి సర్కార్, వైసీపీ మధ్య తీవ్రమైన యుద్ధానికే తెరలేపింది.. పీపీపీ మోడ్‌ను వ్యతిరేకిస్తూ వైసీపీ పెద్ద ఎత్తున ఆందోళన, నిరసన కార్యక్రమాలు నిర్వహించి.. చివరకు కోటికి పైగా సంతకాలను గవర్నర్‌కు అందజేసిన విషయం విదితమే కాగా.. ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా నిర్మించనున్న మెడికల్ కాలేజీల టెండర్ల ప్రక్రియపై సీఎం నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో వైద్య విద్య, వైద్య మౌలిక సదుపాయాల కల్పన విషయంలో వెనక్కితగ్గేదే లేదని ఆయన స్పష్టం చేశారు. అమరావతిలో (మిగతా 2లో)



# అంతరిక్షంలోకి బాహుబలి

(మొదటి పేజి (తరువాయి)

ప్రయోగాలలో మరోసారి సత్తా చాటామని తెలిపారు. అత్యంత కీలకమైన ఈ ప్రయోగం 52 రోజుల్లోనే సిద్ధం చేసి ప్రయోగం చేపట్టామని చెప్పారు. మన శాస్త్రవేత్తల సమిష్టి విజయం.. ఎల్‌వీఎం 3 - ఎం 6 రాకెట్ ప్రయోగం అని చెప్పుకొచ్చారు. ఈ ప్రయోగ విజయం తమకు అత్యంత ధైర్యాన్ని కల్పించిందన్నారు. ఎల్‌వీఎం ప్రయోగాలలో ఈ ప్రయోగం మూడవ వాణిజ్య ప్రయోగమని వెల్లడించారు. ఎల్‌వీఎం రాకెట్లనే చంద్రయాన్ 4, 5కు ఉపయోగిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మానవ రహిత ప్రయోగాలని చేపట్టబోతున్నామని ప్రకటించారు. వాణిజ్య ప్రయోగ ఒప్పందాలు పూర్తయిన వెంటనే వరస వాణిజ్య ప్రయోగాలని చేపడుతున్నామన్నారు. భవిష్యత్తులో నావిగేషన్ ప్రయోగాలు, అంతరిక్షంలో స్పేస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తున్నామని ఇస్రో చైర్మన్ నారాయణన్ పేర్కొన్నారు. ఈ ప్రయోగం విజయవంతం కావడంపై దేశంలోని పలువురు ప్రముఖులు స్పందించారు. ప్రధాని నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రాబబు నాయుడు, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తమ ఎక్స్ ఖాతాల వేదికగా వేర్వేరుగా స్పందించారు. ప్రధాని మోదీ స్పందిస్తూ.. భారతదేశ యువత శక్తితో.. మన అంతరిక్ష రంగం మరింత అభివృద్ధి చెందుతోందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది ప్రభావ వంతంగా మారుతోందని ఆయన ఆకాంక్షించారు. ఎల్‌వీఎమ్ 3 నమ్మకమైన హెవీ లిఫ్ట్ పనితీరును కనబరుస్తుందన్నారు. గగన్‌యాన్ వంటి భవిష్యత్ మిషన్ల కోసం బలమైన పునాదులు వేస్తున్నామని తెలిపారు. అలాగే వాణిజ్య ప్రయోగ సేవలను సైతం విస్తరిస్తున్నామని పేర్కొన్నారు. ప్రపంచ భాగస్వామ్యంతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. ఇది భవిష్యత్తు తరాల సామర్థ్యంతోపాటు స్వావలంబను మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. శ్రీహరికోట నుంచి ఎల్‌వీఎమ్3-ఎమ్6ను బుధవారం ఇస్రో విజయవంతంగా ప్రయోగించింది. ఈ సందర్భంగా ఇస్రో బృందానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. యూఎస్ కమ్యూనికేషన్ ఉపగ్రహం బ్లూబర్డ్ బ్లాక్ 2 మోసుకెళ్లి.. అందుకు నిర్దేశిరచిన కక్ష్యలో ఈ ఉపగ్రహం ఉంచిందన్నారు. భారత్ నేలపై నుంచి ఇప్పటి వరకు అత్యంత బరువైన ఉపగ్రహాన్ని ప్రయోగించ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తాజాగా ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించడం ద్వారా మన దేశ వాణిజ్య అంతరిక్ష సామర్థ్యం, ప్రపంచ ప్రయోగ భాగస్వామిగా దాని స్థానాన్ని మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. ఈ అద్భుతమైన మిషన్ విజయానికి దోహదపడిన శాస్త్రవేత్తలు, ఇంజనీర్లకు ఇలా ప్రతి ఒక్కరికీ సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. బాహుబలి రాకెట్ అని పిలువబడే ఎల్‌వీఎమ్3 - ఎమ్ రాకెట్‌ను శ్రీహరికోట నుంచి ఈ రోజు విజయవంతంగా ప్రయోగించినందుకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)లోని శాస్త్రవేత్తలు, సిబ్బందికి రాష్ట్ర ఐటీ విద్య శాఖ మంత్రి లోకేశ్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భారతదేశ వాణిజ్య ప్రయోగ సామర్థ్యాలను ప్రపంచం ఎదుట ప్రదర్శించడానికి ఇది ఒక ముఖ్యమైన అడుగుగా ఆయన అభివర్ణించారు. రానున్న రోజుల్లో ఇస్రో మరిన్ని విజయాలు సాధించుకోవాలని కోరుకుంటున్నట్లు మంత్రి లోకేశ్ ఆకాంక్షించారు.

# నీ బిడ్డగా వచ్చా




(మొదటి పేజి (తరువాయి)

రూ.5 వేలు ప్రతినెల పెన్షన్ రూపంలో వృద్ధురాలికి ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న ఇండ్ల నాగేశ్వరమ్మ కుమారుడు కోసం రూ.3 లక్షల సీఎంఆర్‌ఎఫ్ చెక్‌ను అందజేశారు. భవిష్యత్తులో అండగా ఉంటామని వృద్ధురాలికి హామీ ఇచ్చారు. ఎప్పుడు ఎలాంటి సహాయం కావాలన్నా పార్టీ ఆఫీస్‌కు రావాలని ఇండ్ల నాగేశ్వరమ్మకు పవన్ కళ్యాణ్ చెప్పారు. పవన్ రాకతో నాగేశ్వరమ్మ సంతోషం వ్యక్తం చేసింది. గత వైసీపీ హయాంలో రోడ్డు విస్తరణ పేరుతో ఇప్పటంలో జనసేన కార్యకర్తల ఇళ్లను కూల్చివేసిన విషయం తెలిసిందే. జనసేన ఆవిర్భావ సభకు భూములు ఇచ్చారనే కక్షతోనే ఇళ్లను కూల్చేశారనే ఆరోపణలు ఉన్నాయి. విషయం తెలిసిన వెంటనే అప్పట్లో గ్రామంలో పర్యటించిన పవన్.. బాధితులకు అండగా నిలిచారు. ఈ క్రమంలో వృద్ధురాలు ఇండ్ల నాగేశ్వరమ్మ కూడా పవన్‌ను కలిశారు. ఎన్నికల్లో గెలిచాక తమ గ్రామానికి రావాలని పవన్‌ను వృద్ధురాలు కోరారు. ఆమెకు ఇచ్చిన మాట ప్రకారం బుధవారం పవన్ ఇప్పటం గ్రామంలో పర్యటించి వృద్ధురాలిని పరామర్శించడంతో పాటు ఆమెకు ఆర్థిక సాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు

# రుషికొండ ప్యాలెస్

(మొదటి పేజి (తరువాయి)



విమర్శించారు. ఆదాయం వచ్చే భవనాలు కూల్చి ప్యాలెస్ కట్టారని మండిపడ్డారు. మరోసారి రుషికొండ వినియోగంపై చర్చ జరుగుతుందన్నారు. అనేక ప్రపోజల్స్ వస్తున్నాయని.. వయబుల్ ప్రాజెక్ట్ ఏంటి అనే అంశంపై దృష్టి పెట్టామని తెలిపారు. సముద్రం ఆటు పోట్ల వల్ల రుషికొండ కింద 9 ఎకరాల్లో 2 ఎకరాలు మాత్రమే అందుబాటులోకి వస్తాయన్నారు. ఏడు ఎకరాలు సీఆర్‌జెడ్ నిబంధనల పరిధిలోకి ఉంటాయని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఃగా.. రుషికొండ ప్యాలెస్‌ను ఎలా వినియోగించాలన్న అంశంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ 3వ భేటీ బుధవారం జరిగింది. సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండీ, ఏపీ టీఏ సీఈఓ ఆమ్రపాలి కాట, పర్యాటక శాఖ అధికారులు పాల్గొనగా... మంత్రి మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి వర్చువల్‌గా పాల్గొన్నారు.

# నాణ్యమైన వైద్యంలో రాజీలేదు



(మొదటి పేజి (తరువాయి)

నిర్వహించిన సమీక్ష సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. టెండర్ల పక్రియను మరింత వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అంతేకాదు, బిడ్డర్స్ తో నేరుగా సంప్రదింపులు జరపాలన్న సూచన కూడా చేశారు. ఆదోని మెడికల్ కాలేజీ విషయంలో ముందుకొచ్చిన సంస్థతో ఒప్పందం ఖరారు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. కాలేజీ నిర్మాణం త్వరగా ప్రారంభమయ్యేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా పీపీపీ విధానం విజయవంతంగా అమలులో ఉందని గుర్తుచేసిన చంద్రబాబు.. ఏపీలో కూడా మెడికల్ కాలేజీలను అదే విధానంలో నిర్మించి, ప్రజలకు భారంలేకుండా మెరుగైన వైద్య విద్య అందిస్తామని తెలిపారు. మెడికల్ కాలేజీల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధిలో కీలకం. ఇందులో రాజీ లేదు. ఆలస్యం లేకుండా ముందుకు వెళ్లాలి అని తేల్చి చెప్పారు సీఎం చంద్రబాబు నాయుడు.. సీఎం వ్యాఖ్యలతో టెండర్ల పక్రియ మరింత వేగం పుంజుకునే అవకాశం కనిపిస్తోంది. వైద్య రంగ విస్తరణలో ప్రభుత్వం దూకుడుగా ముందుకెళ్తుండటంతో.. రాష్ట్రంలో వైద్య విద్యకు కొత్త ఊపు రానుంది అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఆదోని మెడికల్ కాలేజ్ నిర్మాణానికి ముందుకొచ్చిన సంస్థతో ఒప్పందం చేసుకోవాలన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్, వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# అప్పుడూ ఇప్పుడూ అవే విమర్శలు

(మొదటి పేజి (తరువాయి)

పనితీరు అత్యంత దారుణంగా ఉండేదని జగన్ వ్యాఖ్యానిం చారు. కానీ వాస్తవ గణాంకాలు మాత్రం పూర్తి భిన్నమైన పరిస్థితిని స్పష్టంగా చూపిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. భారత రిజర్వ్ బ్యాంక్ ఈ నెల విడుదల చేసిన అధికారిక గణాంకాల ప్రకారం, 2019–2024 కాలంలో ఉత్పత్తి రంగంలో ఆంధ్రప్రదేశ్ దక్షిణ భారతదేశంలో ప్రథమ స్థానంలో, యావత్ దేశంలో 5వ స్థానంలో నిలిచిందని జగన్ గుర్తుచేశారు. అదే విధంగా, పారిశ్రామిక రంగం మొత్తం పురోగతిలో కూడా ఆంధప్రదేశ్ దక్షిణ భారతంలో నెం.1గా, దేశవ్యాప్తంగా 8వ స్థానంలో నిలిచిందని తెలిపారు. ఇలాంటి గణాంకాలు ఉన్నప్పటికీ బ్రాండ్ ఏపీ నాశనమైందని ఎలా చెబుతారని ప్రశ్నించిన జగన్, ఇది సమర్థవంతమైన పాలన ఫలితమా? లేక కావాలనే చేసిన దుష్ప్రచారమా? అని నిలదీశారు. చివరగా, నిజాలు ఎప్పటికైనా బయటకు వస్తాయని పేర్కొంటూ 'సత్యమేవ జయతే' అంటూ తన వ్యాఖ్యలను ముగించారు.

# ఏఐ సాయంతో కాపీయింగ్

(మొదటి పేజి (తరువాయి)

పేపర్‌ను ఆ స్కానర్ ద్వారా స్కాన్ చేసి, బాత్‌రూంకు వెళ్లి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో సమాధానాలు తెలుసుకుని, చెవిలో ఉన్న బ్లూటూత్ ద్వారా వాటిని వింటూ జవాబులు రాస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ ఘటనతో అప్రమత్తమైన యూనివర్సిటీ అధికారులు పరీక్ష హాలులోని ఇతర అభ్యర్థులను కూడా నిశితంగా పరిశీలించారు. సోదాలు చేశారు. ఈ క్రమంలోనే హర్యానాకు చెందిన మరో యువకుడు సతీష్ కూడా ఇదే తరహాలో హైటెక్ పద్ధతిలో కాపీ చేస్తున్నట్లు గుర్తించారు. దీంతో ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్న వర్సిటీ అధికారులు, వారిని గచ్చిబౌలి పోలీసులకు అప్పగించారు. హెచ్‌సీయూ రిజిస్ట్రార్ దేవేష్ నిగమ్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులను అరెస్టు చేసిన పోలీసులు? అనంతరం రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనతో ఉద్యోగ పరీక్షల్లో హైటెక్ కాపీయింగ్ ముప్పు మరోసారి వెలుగుచూసింది. ఆధునిక సాంకేతికతను అక్రమ మార్గాల్లో వినియోగిస్తూ పరీక్షల విశ్వసనీయతను దెబ్బతీస్తున్న ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని విద్యా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# తెలుగు రాష్ట్రాల్లో చలి..చలీ...!




(మొదటి పేజి (తరువాయి)

హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. మరో రెండు, మూడు రోజులు అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని వెల్లడించింది. తెలంగాణలోని అదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్ధిపేట, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఈ నెల 26వ తేదీ వరకు పలు జిల్లాల్లో 5 నుంచి 10 డిగ్రీల సెల్సియస్ మధ్య కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయని తెలిపింది. గత కొన్ని రోజుల నుంచి హైదరాబాద్‌లో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. 8 నుంచి 13 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. పటాన్ చెరులో 8.4, రాజేంద్ర నగర్‌లో 9.5, హయత్ నగర్‌లో 11.6, బేగంపేటలో 12.7 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. సాయంత్రం 5 గంటల నుంచి మొదలైతే.. మరుసటి రోజు ఉదయం 10 గంటల వరకు కూడా చలి తగ్గటం లేదు. ఆంధ్రప్రదేశ్‌లోనూ చలి తీవ్రత ఎక్కువగా ఉంటోంది. మరీ ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. అరకు, పాడేరు, చింతపల్లిలో 5 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఉదయం పూట మంచు భారీగా కురుస్తోంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చలి విపరీతంగా ఉన్న నేపథ్యంలో చిన్నారులు, వృద్ధులతోపాటు శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చలి తీవ్రత ఈ డిసెంబర్ నెలాఖరు వరకు ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

# హైకోర్టులో సవాల్

## హెచ్-1 వీసా ఫీజుపై .... దావాను తిరస్కరించిన ఫెడరల్ జడ్జ్




**వాషింగ్టన్, డిసెంబర్ 24:**

వాచ్-1బి వీసాలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధించిన లక్ష డాలర్లు భారీ ఫీజును సవాలు చేస్తూ యుఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్ వేసిన దావాను ఫెడరల్ జడ్జి మంగళవారం తిరస్కరించారు. ఇది వలసల నియంత్రణపై అధ్యక్షుని విస్తృత అధికారాల పరిధి కిందకు వస్తుందని అన్నారు. ఈ రుసుము సమాఖ్య వలస చట్టానికి విరుద్ధంగా ఉందని, దీంతో పలు కంపెనీలు, ఆస్పత్రులు, ఇతర యజమానులు ఉద్యోగాలను, ప్రజలకు అందించే సేవలను తగ్గించుకోవాల్సి వస్తుందన్న యుఎస్ చాంబర్ ఆఫ్ కామర్స్ వాదనలను వాషింగ్టన్ డిసిలోని యుఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి బెరిల్ హోవెల్ తోసిపుచ్చారు. విధాన నిర్ణయం చట్టబద్ధతను అంచనా వేయడం మాత్రమే కోర్టు పరిధిలో ఉందని, దాని అర్హతను నిర్ణయించడం కాదని జడ్జిహోవెల్ పేర్కొన్నారు. విధాన నిర్ణయం నిర్దేశించిన ప్రకటనలో వ్యక్తీకరించబడిన చర్యలు చట్టం పరిమితులకు లోబడి ఉన్నంతవరకు వాటిని సమర్థించాల అని అన్నారు. హెచ్-1బి వీసాలతో అమెరికా కార్మికులును స్థానభ్రంశంచేస్తుందనే తన వాదనకు ట్రంప్ తగిన మద్దతు ఇచ్చారని జస్టిస్ హోవెల్ పేర్కొన్నారు. హెచ్-1బి వీసాల కోసం వేలాది మంది అమెరికన్లను తొలగించిన కంపెనీలను కూడా ఉదహరించారని అన్నారు. స్టిస్ హోవెల్‌ను అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా నియమించారు. చిన్న మరియు మధ్యతరహా వ్యాపారాలు ఈ రుసుమును భరించలేవని చాంబర్ ఆఫ్ ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షుడు, చీఫ్ కౌన్సిల్ డారిల్ జోసెఫర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కోర్టు నిర్ణయంతో తాము నిరాశ చెందామని అన్నారు. మరిన్ని చట్టపరమైన ఎంపికలను పరిశీలిస్తున్నామని అన్నారు. హెచ్1బి వీసా రుసుము పెంపుపై పలు కార్మికసంఘాలు, విద్యావేత్తలు, మతసంస్థలు కూడా కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

# మీ సహాయం అక్కర్లేదు

## చాలా దాటుకుని వచ్చాను

## శివాజీ కామెంట్స్‌పై అనసూయ కామెంట్స్




**హైదరాబాద్, డిసెంబర్ 24 :**

హీరోయిన్‌ల దుస్తులపై శివాజీ వ్యాఖ్యలు చేయడం తీవ్ర దుమారం రేపింది. దీనిపై సామాజిక మాధ్యమాల వేదికగా కామెంట్లు వెల్లువెత్తాయి. ఈ క్రమంలో బుధవారం శివాజీ ప్రెస్‌మీట్ పెట్టి, తన వ్యాఖ్యలకు వివరణ ఇచ్చే ప్రయత్నం చేస్తూ, తాను నటి అనసూయను ఏమీ అనలేదని ఆమె అనవసరంగా ఇందులోకి వచ్చారని అన్నారు. దీనిపై అనసూయ స్పందించారు. ఈ మేరకు సోషల్‌మీడియాలో వీడియోను పంచుకున్నారు.'త్వరలోనే మీ రుణం తీర్చుకునే అవకాశం నాకు కూడా రావాలని కోరుకుంటున్నా' అని తనని ఉద్దేశిస్తూ నటుడు శివాజీ చేసిన తాజా వ్యాఖ్యలపై నటి అనసూయ ఘాటుగా స్పందించారు. చాలా సందర్భాల్లో చాలా దాటుకుని వచ్చాను. మీ సపోర్ట్ నాకు అక్కర్లేదు. నన్ను నేను ఎలా రక్షించుకోవాలో నాకు తెలుసని అన్నారు. ఇటీవల నేను ఓ వస్త్ర దుకాణం ఓపెనింగ్‌కు వెళ్లాను. అక్కడ విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చాను. ఆయనకు అనిపించింది చెప్పినప్పుడు నాకు అనిపించింది నేను చెప్పా. ఈరోజు ఒక్కరే కూర్చొని. బాధితుడిగా నటిస్తున్నారు. ఆయన వ్యవహారశైలి 'నార్సిసిస్ట్'లా ఉంది. దీన్నే అతి తెలివి అంటారు. ఒక్క మాటలతో చెప్పాలంటే, చేతగానితనంతో మాట్లాడుతున్నారు. అదేమంటే ఫేక్ ఫెమినిస్ట్‌లని మాపై ముద్రవేస్తారు. అసలు ఫెమినిజం అనేది లేదు. ఇక్కడ అందరికీ సమాన హక్కులు ఉండాలి. స్త్రీ, పురుషులు ఉంటేనే ప్రకృతి ముందుకు వెళ్తుంది. ఈ కాలంలో కూడా దుస్తుల గురించి మాట్లాడటం చేతగానితనం. స్వీయ నియంత్రణ లేని వాళ్లు, అభద్రతాభావంతో బతికే వాళ్లు మాత్రమే ఎదుటి వాళ్లపై ఆధిపత్యం చెలాయించాలని చూస్తారు. ఈ రోజు సానుభూతి పోగు చేసుకుని ఒక్కరే మీడియా ముందు కూర్చొన్నారు. పాపం ఆయనకు అదే కావాలి. నేను కూడా హీరోయిన్‌నే. ఒకట్రెండు సినిమాల్లో లీడ్ రోల్‌చేశా. హీరోయిన్లు మంచిగా దుస్తులు వేసుకోవాలని ఆయన చెబుతున్నారు. మీరు ఏం వేసుకోవాలో నేను చెబుతున్నానా? మేము చిన్నపిల్లలం కాదు. మా హక్కులు మాకు తెలుసు. మా ఇష్టానికి మమ్మల్ని బతకనీయండి. నా పేరు ఎత్తలేదు కానీ, అందరినీ ఉద్దేశించి అన్నారు కదా! చాలా మంది హీరోయిన్స్ లాగే నేనూ గ్లామర్‌గా ఉండాలనుకుంటున్నా అని అన్నారు. నన్ను బాగా చూసుకునే భర్త, స్నేహితులు ఉన్నారు. మీలాంటి వాళ్ల సాయం అస్సలు అక్కర్లేదు. ఇప్పుడు నాపై కామెంట్‌లు చేసిన వారితో పాటు ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన పెద్ద మనిషికి కూడా చట్టపరంగా నోటీసులు వస్తాయి' అని అన్నారు. మరోవైపు నటి నిధి అగర్వాల్ కూడా ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. 'బాధితులపై తప్పు నెట్టడాన్నే అతి తెలివి అంటారు' అంటూ పోస్ట్ పెట్టారు.

# టికెట్ ధరల హేతుబద్ధీకరణ

## సినిమా టికెట్లు బడ్జెట్ పేరుతో ఎడాపెడా పెంచకుండా చర్యలు




**అమరావతి, డిసెంబర్ 24 :**

ప్రతిసారి సినిమా బ్జడెట్ ప్రకారం టికెట్ రేట్లు పెంచుతున్నామని, ఇకపై ఇందుకోసం ఓ నూతన విధానాన్ని రూపొందిస్తామని ఆంధ్రప్రదేశ్ సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. బుధవారం సచివాలయంలో సినిమా టికెట్ల హేతుబద్ధీకరణపై కమిటీ సమావేశమైంది. ఈ సందర్భంగా అనేక అంశాలపై అధికారులతో మంత్రి చర్చించారు. ఇప్పటి వరకూ పాత జీవో, సినిమా బడ్జెట్ ప్రకారం సినిమా టికెట్ రేట్లు పెంచుతున్నాం. ఇక నుంచి అలా కాకుండా ఓ విధానాన్ని రూపొందించాలని నిర్ణయించాం. అన్నింటికీ కేటగిరీ ప్రకారం సమానంగా టికెట్లు రేట్లు పెంచే విధానాన్ని పరిశీలిస్తున్నాం అని అన్నారు.. సినిమాలకు టికెట్ ధరను ఎంత నిర్ణయించాలనే విషయమై కమిటీ చర్చిస్తోంది. నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబ్యూటర్ల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని తుది నిర్ణయం తీసుకుంటాం. పాన్ ఇండియా సినిమా వల్ల నిర్మాతలకు బడ్జెట్ విపరీతంగా పెరుగుతోంది. నిర్మాతలకు ప్రభుత్వం మద్దతు నిచ్చేలా కమిటీ నిర్ణయం తీసుకుంటుంది. అదే సమయంలోసామాన్యులకూ భారం కాకుండా, సినీ పరిశ్రమకు మేలు జరిగేలా నిర్ణయాలు ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా తెలుగు సినీ దర్శకుడు తేజ మాట్లాడుతూ.. సినిమా థియేటర్‌లో ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. థియేటర్‌లో టికెట్ ధర కంటే పాప్‌కార్న్ ధర ఎక్కువగా ఉందని, దీనిపై దృష్టిసారించాలి కోరినట్లు వివరించారు. ఓటీటీ పైరసీ వల్ల సినిమా పరిశ్రమ నష్టపోతోందన్న తేజ.. సినిమా ఇండస్ట్రీ వైపు నుంచి తమ అభిప్రాయాన్ని కమిటీలో చెప్పినట్లు పేర్కొన్నారు.

# మెరుగైన సేవలు

(మొదటి పేజి (తరువాయి)



సీఎం చర్చించారు. స్వర్ణాంధ్ర లక్ష్యాలు, పది సూత్రాల అమలుపై ఏపీ సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో నిర్వహించిన ఈ సమావేశానికి సీఎస్ విజయానంద్‌తో పాటు జలవనరులు, రెవెన్యూశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రభుత్వ శాఖల మధ్య మెరుగైన సమన్వయం, తక్కువ వ్యయంతో ఇంధనం, విద్యుత్, రవాణా, నీటి భద్రత అందించటమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. జీరో పావర్టీ, మానవ వనరుల అభివృద్ధి, ఉద్యోగాల కల్పన, సాంకేతికత మేళవింపు తదితర అంశాల ఆధారంగా లక్ష్యాలపై అధికారులకు దిశానిర్దేశంచేశారు.



పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో మరుగుదొడ్ల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న స్వచ్ఛభారత్ డైరెక్టర్ భవాని రవికుమార్

## మరుగుదొడ్ల నిర్మాణం పనుల పరిశీలన

**స్వచ్ఛభారత్ డైరెక్టర్ భవాని రవికుమార్ ..**

**ఆత్మకూరు, డిసెంబర్ 24:**

మండల పరిధిలోని పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో స్వచ్ఛభారత్ కింద నిర్మిస్తున్న మరుగుదొడ్ల పనులను స్వచ్ఛభారత్ డైరెక్టర్ భవాని రవికుమార్ , గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ లక్ష్మీదేవి, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పరిశీలించారు. పంపనూరు ఆలయ ప్రాంగణంలో స్వచ్ఛభారత్ కింద రూ.30 లక్షల ఖర్చుతో టాయిలెట్ నిర్మాణం ప్రారంభించారు. మార్చి నాటికల్లా వీటి నిర్మాణం పూర్తి చేయిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి బాబు, పాలకమండలి చైర్మన్ జి వేణుగోపాల్ రెడ్డి, సభ్యులు ఆనంద్ నాగేశ్వర రెడ్డి, ప్రసాద్, రాజన్న, రామక ృష?, ఆర్ డబ్ల్యూఎస్ ఇంజనీర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తాడిపత్రిలో ముక్కోటి ఏకాదశికి భారీ ఏర్పాట్లు

**తాడిపత్రి, డిసెంబర్ 24:**

అనంతపురం జిల్లాలో ప్రసిద్ధి గాంచిన చారిత్రాత్మక దేవస్థానాలలో ఒకటిగా తాడిపత్రి శ్రీ చింతల వేంకటరమణ స్వామి దేవస్థానం పేరు ప్రఖ్యాతులు గాంచింది. రానున్న ముక్కోటి ఏకాదశికి భారీ ఏర్పాటులతో సర్వం సిద్ధం చేశారు. తాడిపత్రి శాసనసభ్యులుజేసీ అస్మిత్ రెడ్డి, మునిసిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డిలు తిరుమలను తలపించే విధంగా విద్యుత్ దీప కాంతులను భారీగా ఏర్పాట్లు చేశారు. తిరుమలలో ఏ విధంగా అయితే ఆలయాన్ని తీర్చిదిద్దుతారో అదేవిధంగా అలా సిద్ధంచేశారు. ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లపై జేసీ ఫ్యామిలీ ప్రత్యేక దృష్టి సారించారు. ఏలూరు నుంచి ప్రత్యేక నిపుణుల బ ృందం, భారీ క్రేన్ తో ఆలయ గోపురానికి విద్యుత్ దీపాలంకరణ చేపట్టారు. విద్యుత్ దీప కాంతులతో శోభిల్లుతున్న శ్రీ చింతల వెంకటరమణ దేవస్థానం. పుట్లూరు సర్కిల్ నుంచి దేవస్థానం వరకు, ఎల్లనూరు రోడ్డు సర్కిల్ నుంచి దేవస్థానం వరకు విద్యుత్ దీపాల అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. శ్రీ చింతల వేంకటరమణ స్వామి దేవస్థానం లైటింగ్ డెకరేషన్ తిరుమలను తలపిస్తున్నదని చూసేందుకు పట్టణ ప్రజలు తరలివస్తున్నారు.



విద్యుత్ దీపాకాంతుల అలంకరణలో చింతలరాయుని ఆలయ గోపురం

## అనంతపురం పార్లమెంట్ టీడీపి ఉపాధ్యక్షులుగా నరసాపురం ప్రసాద్

**బెళుగుప్ప డిసెంబర్ 24:**

బెళుగుప్ప మండలం నరసాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, టీడీపీ మండల కన్వీనర్ తూమాటి ప్రసాద్ అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షుడిగా పార్టీ అధిష్టానం నియమించింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధిష్టానం అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. తూమాటి ప్రసాద్ గత 15 సంవత్సరాలుగా బెళుగుప్ప మండలం పార్టీ అధ్యక్షుడిగా ఉంటూ, పార్టీ అధిష్టానం అప్పగించిన బాధ్యతను ప్రతిక్షణం పార్టీ, పయ్యావుల సోదరులు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పయ్యావుల శ్రీనివాసులు కోసం పనిచేశాడు. పార్టీ అభివృద్ధికి తమ వంతు చేస్తున్న కృషిని అధిష్టానం గుర్తించి జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా ప్రసాద్ ను ఎంపిక చేయడం పట్ల టీడీపీ జిల్లా నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, సీనియర్ నాయకులు తగ్గుపర్తి రాధాకృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ దుద్దేకుంట తిమ్మప్ప, ఆవులెన్న సర్పంచ్ రామ్మోహన్, ఇతర నాయకులు సాంకేతిక మాధ్యమాల ద్వారా అభినందనలు తెలియజేశారు



## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ..

**ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు...**

**బెళుగుప్ప, డిసెంబర్ 24:**

బెళుగుప్ప మండలం పరిధిలోని వెంకటాద్రిపల్లి గ్రామ సమీపంలో ఎదురు ఎదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొని కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి గ్రామానికి చెందిన తలారి బొజ్జన్న (40) అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల మేరకు మండలం పరిధిలోని యర్రగుడి గ్రామంలో బుధవారం గ్రామ దేవత మారెమ్మ దేవర కార్యక్రమానికి విచ్చేసిన కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి గ్రామానికి చెందిన బోయ బొజ్జన్న ద్విచక్ర వాహనంపై తిరుగు ప్రయాణంలో వెంకటాద్రి పల్లి గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న ముదిగల్లు గ్రామానికి చెందిన దేవా ద్విచక్ర వాహనం ఢీకొనడంతో తలారి బొజ్జన్న తలకు బలమైన తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ప్రమాదంలో ఎదురుగా ద్విచక్ర వాహనంపై వస్తున్న దేవా కు కూడా తీవ్ర గాయాలు కాగా వీరిని కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతి చెందిన బొజ్జన్నకు భార్య వరలక్ష్మి, కుమారుడు ఉన్నారు. మృతిచెందిన బొజ్జన్న మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కళ్యాణ్ దుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తీరంగ గాయపడిన దేవాను మెరుగైన చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు యస్ఐ శివ పేర్కొన్నారు.



మృతి చెందిన బొజ్జన్న, తీవ్రంగా గాయపడిన దేవా

**బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులకు నిరసనగా**

# విశ్వ హిందూ పరిషత్ ర్యాలీ

**అనంతపురం కల్చరల్, డిసెంబర్ 24:**

బంగ్లాదేశ్‌లో అధికార మార్పు జరిగిన తరువాత ఇస్లామిక్ జిహాదీ కార్యకలాపాలు నిరంతరం పెరుగుతున్నాయి అని హిందూ దేవాలయాలు, వ్యాపార కేంద్రాలు, మహిళలు, ఆస్తులతో పాటుగా, ప్రభుత్వ హిందూ ఉద్యోగులు, జర్నలిస్టులు వారి లక్ష్యాలుగా మారుతున్నారు అని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు తాళంకి వెంకట రత్నమయ్య పేర్కొన్నారు. దీనికి నిరసనగా నగరంలోని టవరక్లాక్ వద్ద నుండి కలెక్టరేట్ వరకు భారీగా హిందువులందరూ కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందరరేగా అధ్యక్షులు రత్నమయ్య మాట్లాడుతూ హిందువులపై అమానుష వేదింపుల సంఘటనలు నిరంతరం జరుగుతూనే ఉన్నాయి. ఇది కేవలం ఒక మత సమస్య మాత్రమే కాదు. ఇది మానవ హక్కుల సమస్య. అల్పసంఖ్యాకులపై, వారి మానవ హక్కులపై ఈ విధమైన దాడులు చేయడం మానవత్వానికి వ్యతిరేకంగా తీవ్రమైన నేరం. దేశ విభజన సమయంలో అక్కడ 30శాతం ఉన్న హిందువులు నేడు 8శాతంగా మిగిలారు. బంగ్లాదేశ్ లో మైనారిటీ హిందువులపై జరుగుతున్న హింసకు తక్షణమే అడ్డుకట్ట వేయాలి. అన్నారు. హిందువుల ప్రాణాలు, ఆస్తులు, భద్రతలను కాపాడాలి. దోషులను గుర్తించి కఠిన శిక్షలు విధించాలి అన్నారు.

గత వారం మేమన్సింగ్ జిల్లా భాలుకా ప్రాంతంలో జరిగిన ఒక సంఘటన మొత్తం మానవత్వాన్నే సిగ్గుపడేలా చేసింది. సాధారణ హిందూ కార్మికుడు దీపు చంద్రదాస్ దైవనిందచేశాడని యువతను రెచ్చగొట్టి జిహాదీ మూకలు భారీ గుంపుగా వచ్చి అతన్ని క్రూరంగా కొట్టి, హింసించి, హత్య చేసారు అన్నారు చంద్రదాస్ మ ృతదేహాన్ని బహిరంగ ప్రదేశంలో నగ్నంగా ఒక చెట్టుకు వేలాడదీసి పెట్రోలు పోసి దహనం చేశారు. ఈ హింసాత్మక, క్రూరర సంఘటనలన్నింటి వీడియోలను సోషల్ మీడియాలో ప్రసారం చేశారు. ఈ మొత్తం ఘటన పోలీసు, పరిపాలనా అధికారుల కళ్లముందే జరిగినా, దాన్ని ఆపడానికి వారు ఎలాంటి ప్రయత్నం చేయలేదు అన్నారు.

రాజకీయ అవసరాల కోసం డీప్ స్టేట్ తన కుట్రలో భాగంగా బంగ్లాదేశ్ లో మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నది అన్నారు. హిందువులపై హింసాక ృత్యాలు సాగిస్తున్నా బంగ్లాదేశ్ ప్రభుత్వం మౌనం పాటిస్తూ వారిని ప్రోత్సహిస్తున్న విషయం తెలిసిన పట్టించుకోవడం లేదు అన్నారు. . అక్కడి హిందువులపై జరుగుచున్న హింసను అరికట్టి, ఈ నేరాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని శిక్షించి బంగ్లాదేశ్‌లో హింస లేని వాతావరణం అల్పసంఖ్యాకులకు కల్పించాలని విశ్వ హిందూ పరిషత్ డిమాండ్ చేస్తున్నది పేర్కొన్నారు. . భారత్ లో ఉన్న అక్రమ చొరబాటు దారులను వెంటనే వారి దేశాలకు తరిమి వేయాలి. దీనికోసం కట్టుదిట్టమైన చట్టాలు మన దేశంలో అమలు చేయాలి అని డిమాండ్ చేశారు.

బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా విశ్వహిందూ పరిషత్ సభ్యులు వి హెచ్ పి కార్యదర్శి విశ్వనాథ్ రెడ్డి, సోమశేఖర్ రమణబాబు జిల్లా బజరంగ్ దళ్ సురేంద్ర, జిల్లా బిజెపి అధ్యక్షులు రాజేష్, విశ్వేశ్వర రెడ్డి, హిమకర్ రామన్న రమణదుర్గా వాహిని సభ్యులు తదితరులు పాల్గొన్నారు




ర్యాలీలో పాల్గొన్న విశ్వహిందూ పరిషత్ సభ్యులు







రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్న కోన ఉప్పలపాడు పాఠశాల విద్యార్థిని కుమారి సుహాసిని. పాల్గొన్న విద్యార్థులు

## రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌కి ఎంపికైన సుహాసిని

**యాడికి, డిసెంబర్ 24 :**

యాడికి మండలం పరిధిలోని కోన ఉప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థిని కుమారి సుహాసిని రాష్ట్ర స్థాయిలో విజయవాడలో జరుగుతున్న సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె, చిన్న పెద్దన్న, గైడ్ టీచర్ వై. ఆర్. కృపావతి సహచర ఉపాధ్యాయులు అరుణకుమారి, విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి రోజు రోడ్డు ప్రమాదాల్లో అనేక వేల మంది చనిపోతున్నారన్నారు. ప్రమాదాలబారిన పడి తీవ్రంగా గాయపడి వికలాంగులుగా మారుతున్నారన్నారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని విద్యార్థిని సుహాసిని ఇంటెలిజెన్స్ స్మార్ట్ సన్‌గ్లాస్ తయారు చేశారన్నారు. వాహనాల్లో ప్రయాణం చేసే వారు ఈ అద్దాలు పెట్టుకుంటే పగలు, రాత్రి పూట డ్రైవింగ్ చేసేటప్పుడు పొరపాటున నిద్రపోయి కళ్లు మూతపడితే వెంటనే సైరన్ మోగే విధంగా రూపొందించారన్నారు. పాఠశాల నుంచి మొదటి సా రాష్ట్ర స్థాయికి సైన్స్ ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న విద్యార్థిని సుహాసిని, గైడ్ టీచర్ , సహచర ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.చిన్న పెద్దన్న ఇతర ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, ప్రజలు, విద్యా కమిటీ సభ్యులు అభినందించారు. సుహాసిని ఈ ప్రదర్శనకు ఎంపిక అయినందుకు పాఠశాల ఉపాధ్యాయులకి పి ఆర్ టి యు జిల్లా ఉపాధ్యక్షుడు రవీంద్ర అభినందనలు తెలిపారు.



రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌లో పాల్గొన్న యాడికి మండలం కోన ఉప్పలపాడు పాఠశాల విద్యార్థిని కుమారి సుహాసిని





మాంగళ్యధారణ గావిస్తున్న దృశ్యం. కళ్యాణమహోత్సవానికి హాజరైన భక్తులు

# నేత్రానందంగా శ్రీ గోదాదేవి కల్యాణోత్సవం

**జై శ్రీరామ్ భక్తమండలి అధ్వర్యంలో ఇంటింటికీ తిరుప్పావై, . గోదాదేవి కళ్యాణం .. భారీగా హాజరైన భక్తులు ..**

**తాడిపత్రి, డిసెంబర్ 24:**

స్థానిక అంబేద్కర్ నగర్‌లో బుధవారం జై శ్రీరామ్ భక్తమండలి ఆధ్వర్యంలో 9వ రోజు శ్రీ రంగనాథ స్వామి, గోదాదేవి కళ్యాణోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధల నడుమ భక్తుల నేత్రానందంగా నిర్వహించారు. అంబేద్కర్ కాలనీలో శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం వద్ద పచ్చ కళ్ళాపు చల్లి, ధనుర్మాసం సందరరేగా ఇంటింటికీ తిరుప్పావైలో భాగంగా శ్రీ రంగనాథ స్వామి, గోదాదేవి ఉత్సవ మూర్తులను ఉంచి విశేష పూజలు చేశారు. అనంతరం పండితులు వేద మంత్రోచ్ఛారణముల నడుమ కళ్యాణోత్సవం చేపట్టారు. భక్తుల గోవింద నామస్మరణలతో మారుమ్రోగింది. అనంతరం తిరుప్పావై సేవ విశిష్టతను అర్చకులు శ్రీ చింతల రాయన్, శ్రీనివాస్ దేశికన్ వివరించారు. మన ఇంటి ముందు స్వామి వారు వచ్చారని భక్తులు కళ్యాణోత్సవానికి భారీగా హాజరైనారు. భక్తులకు అన్నప్రసాదం గావించారు. ఈసందర్భంగా జైశ్రీరామ్ భక్త మండలి అధ్యక్షులు నిచ్చెనమెట్ల రాధాకృష్ణ మాట్లాడుతూ ఇంటింటికీ తిరుప్పావై, గోదాదేవి కళ్యాణం కార్యక్రమాన్ని పేదలబస్తీలలో మత మార్పిడులు గురి కాబడుతున్న, అణగారిన వర్గాలను హిందూ ధర్మానికి పునరాగమనం చేయడానికి ప్రయత్నం చేయుచున్నామని తెలిపారు. హిందూ సోదరులందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈకార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి, రజక కార్పొరేషన్ డైరెక్టర్ యల్లన్న గారి రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, రాంబాబు, మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ నాగ రాగిణి, విజయ మణి సేవా పౌండేషన్ అధ్యక్షురాలు నిచ్చెనమెట్ల విజయ మణి తదితరులు పాల్గొన్నారు.



కల్యాణోత్సవం అనంతరం శ్రీవారు, అమ్మవారు.





ఉత్సవ మూర్తులను ఊరేగిస్తున్న దృశ్యం. కళ్యాణోత్సవానికి హాజరైన బీజేపీ నేతలు



ముందస్తు క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్న ద ృశ్యం

## ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**తాడిపత్రి, డిసెంబర్ 24:**

పట్టణంలోని సంజీవ్ నగర్, టైలర్స్ కాలనీలలో నిర్వహిస్తున్న ద లోటస్ ఇంటర్నేషనల్ స్కూల్స్ నందు బుధవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ద లోటస్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్స్ ప్రవీణ, సురేష్, బాలు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు క్రిస్మస్ పండుగ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులు ఆట పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్స్ శిరీష, స్వాతి, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



గాయపడిన తేజను పరామర్శిస్తున్న రమేష్ రెడ్డి

## వైకాపా నేతపై దాడి

**తాడిపత్రి, డిసెంబర్ 24:**

స్థానిక టైలర్స్ కాలనీకి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సూర్యతేజ రెడ్డిపై బుధవారం దుండగుల దాడి చేశారు. పుట్లూరు రోడ్డులోని టీటీడీ కల్యాణ మండపం సమీపంలో సూర్యతేజ రెడ్డిపై రెండు ద్విచక్ర వాహనాలలో వచ్చిన దుండగులు దాడి చేశారు. ఈ విషయం తెలుసుకున్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరమర్శించారు. మెరుగైన చికిత్స నిమిత్తం అనంతపురం తరలించారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు కృషి

**బాధ్యతల స్వీకరణ..**
**సిఐ శివశంకర్ నాయక్ ..**

**పామిడి, డిసెంబర్ 24:**

శాంతిభద్రతలను పరిరక్షణకు కృషి చేస్తామని సిఐ శివశంకర్ నాయక్ పేర్కొన్నారు పామిడి సిఐగా శివశంకర్ నాయక్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సిఐ యుగంధర్ ఉమ్మడి కర్నూలు జిల్లా వెల్దుర్తికి బదిలీ కాగా ఆయన స్థానంలో కడప ఎస్బీలో విధులు నిర్వహిస్తున్న శివశంకర్ నాయక్‌ను పోలీస్ ఉన్నతాధికారులు పామిడి సిఐగా నియమించారు. అసాంఘిక కార్యకలాపాలను నిర్మూలిస్తూ గ్రామాల్లో ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పుతామన్నారు. ఫిర్యాదుదారుల సమస్యలపై తక్షణం స్పందించి వాటిని పరిష్కరిస్తామన్నారు. నేరమయ చరిత్ర కలిగిన వారిపై పోలీస్ నిఘా ఎల్లవేళలా ఉంటుందని, ఎవరైనా అల్లర్లను సృష్టిస్తే ఎంతటివారైనా చర్యలు తప్పవని సిఐ శివశంకర్ నాయక్ హెచ్చరించారు.





నగదు అందిస్తున్న దృశ్యం

## బాధితుడికి నగదు వితరణ

**తాడిపత్రి, డిసెంబర్ 24:**

టైలర్స్ కాలనీకి చెందిన దూదేకుల ముష్కిన్‌కు బుధవారం నూర్ బాషా దూదేకుల సేవా సంఘం సభ్యులు నగదు అందించారు. ఈసందర్భంగా నూర్ బాషా దూదేకుల సేవా సంఘం అధ్యక్షుడు డీ.కే.హుస్సేన్ పీరా మాట్లాడుతూ బేల్దారి పనికి వెళ్లి, ఇంటి పైనుండి కిందపడడంతో ముష్కిన్‌కు గాయలయ్యాయన్నారు.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముష్కిన్ ఆర్థిక సహాయం అందజేయాలని నూర్ బాషా దూదేకుల సేవా సంఘంను సంప్రదించాడన్నారు. దీంతో స్పందించి టైలర్స్ కాలనీలోని దూదేకుల ముష్కిన్ ఇంటికి వెళ్లి నూర్ భాషా దూదేకుల సేవా సంఘం తరపున 18,500 నగదు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూర్ బాషా దూదేకుల సేవా సంఘం సభ్యులు నబీరసూల్, హసేన్, హుస్సేన్, మహబూబ్ సాహెబ్, హుస్సేన్ పీరా పాల్గొన్నారు.



బి.శ్రీనివాస్ మూర్తితో విశ్వనాథ్ యాదవ్‌రెడ్డి

## హిందూపురం పార్లమెంట్ టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్రీనివాస్ మూర్తి ఎన్నిక

### శుభాకాంక్షలు తెలిపిన విశ్వనాథ్ యాదవ్

**అగళి, సెంబర్ 24 :**
శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులైన మాజీ సింగిల్ విండో అధ్యక్షులు ఇరిగేపల్లి బి శ్రీనివాస్ మూర్తి కి అగళి మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పార్టీ బలోపేతం కోసం మండలాల వారిగా అందరం కలిసి కట్టుగా పని చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో వంద శాతం స్థానాల్లో గెలిచేలా కృషి చేద్దామన్నారు.

## రేపు అన్ని పంచాయతీలలో ప్రత్యేక గ్రామసభలు

### ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై అవగాహన .. ఇంచార్జ్ ఏపీవో అశోక్ కుమార్ రెడ్డి..

**బత్తలపల్లి, డిసెంబర్ 24:**
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పేరును కేంద్ర ప్రభుత్వం విబి-జి-ఆర్ఎం-జి(వికసి త్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ్) యాక్ట్-2025గా మార్చినట్లు ఇంచార్జ్ ఏపీవో అశోక్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కొత్త చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు శుక్రవారం మండలం లోని 13 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సభల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ కార్యదర్శులు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పురం పార్లమెంటు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులుగా రత్నమ్మ

**అమరాపురం, డిసెంబర్ 24:**
అమరాపురం గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి నరసింహామూర్తి భార్య మాజీ సర్పంచ్, మాజీ ఎంపీపీ రత్నమ్మను పురం పార్లమెంటు టిడిపి జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించినట్లు మాజీ జెడ్పిటిసి నరసింహామూర్తి తెలిపారు. రత్నమ్మ ఎంపిక పట్ల అమరాపురం మండలం



దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడి పార్టీ అభివృద్ధి కోసం పనిచేసినందు కు ఈ పదవి దక్కిందని రత్నమ్మ తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.

## రేపు అన్ని పంచాయతీల్లో ప్రత్యేక గ్రామసభలు

### ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై అవగాహన ఎపిఓ ఓబుళప్ప..


**రొళ్ల, డిసెంబర్ 24 :**
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పేరును కేంద్ర ప్రభుత్వం విబి-జి-ఆర్ఎం-జి(వికసి త్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ్) యాక్ట్-2025గా మార్చినట్లు ఎ పి ఓ ఓబుళప్ప తెలిపారు. ఈ కొత్త చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు శుక్రవారం మండలంలోని 10 గ్రామ పంచాయతీల్లో ప్రత్యేక గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సభల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ కార్యదర్శులు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## 31న బహిరంగ ప్రజా వేదిక

### ఎంపీడీవో నరసింహనాయుడు..

**బత్తలపల్లి, డిసెంబర్ 24:**
మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 31న ఉపాధి హామీ పథకం పనులపై బహిరంగ ప్రజా వేదిక నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నరసింహా నాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గడిచిన ఏడాది కాలంలో మండలంలోని 13 పంచాయతీల్లో జరిగిన పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సామాజిక తనిఖీలు గుర్తించిన అంశాలపై ప్రజా ప్రతినిధుల సమక్షంలో బుధవారం బహిరంగ ప్రజా వేదిక ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని అందరు ప్రజా ప్రతినిదులు, సంబంధిత అధికారులు, ఉపాది శ్రామికులు, సిబ్బంది హాజరుకావాలని ఆయన కోరారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో 100 శాతం గెలుపే లక్ష్యం

### మడకశిరలో ఘనంగా అభినందన సభ, భారీ ర్యాలీ.. ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు.. రాష్ట్ర ఉపాధ్యక్షులు తిప్పేస్వామి..

**అగళి/మడకశిర, డిసెంబర్ 24 :**
టిడిపి హిందూపురం పార్లమెంటు అధ్యక్షులుగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఎన్నికైన సందర్భంగా మడకశిర పట్టణంలో వాల్మీకి సర్కిల్‌లో నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకి ఘన స్వాగతం పలికారు. వాల్మీకి సర్కిల్ నుంచి ప్రారంభమైన ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుపై జేసీబీలతో పూలవర్షం కురిపించారు. గజమాలతో సత్కరించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే ఎమ్మెల్సీ రాజు మాట్లాడుతూ టిడిపి సత్యసాయి జిల్లా అధ్యక్షునిగా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,యువ నాయకులు మంత్రి నారా లోకేష్ బాబు, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. కూటమి ప్రభుత్వంలో మడకశిర నియోజకవర్గంలో అనేక అభివ ృద్ధి కార్యక్రమాలు మడకశిర పట్టణంలో 16 కోట్లకు నూతనంగా రోడ్డు నిర్మాణం,డిఫెన్స్ పరిశ్రమ,వక్క మార్కెట్, రాష్ట్రంలోనే అతి పెద్ద సోలార్ హబ్, నియోజకవర్గంలో తాగునీటి సమస్య, తీర్చడం,రైతుల దగ్గర లంచం లేకుండా ఉచితంగా విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లు పంపిణీ, అన్ని పంచాయతీలలో సిసి రోడ్లు వేయడం, మొట్టమొదటిసారిగా చరిత్రలో నిలిచే పోయే విధంగా గుడిబండ అమరాపురం చెరువులకు కృష్ణా జలాలు నింపే కార్యక్రమం, ఉద్యోగ అవకాశాలు లేక కరా?టక ప్రాంతానికి వలస వెళ్లిన వలస కార్మికుల కోసం మడకశిర నియోజకవర్గంలోనే గార్మెంట్స్ నెలకొల్పడం, అంటే ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చడం, పెనుగొండ నుంచి మడకశిరకు హంద్రీనీవా బైపాస్ కెనాల్,రాళ్లపల్లి రత్నగిరి రిజర్వాయర్ల నిర్మాణం వంటి కార్యక్రమం చేస్తామన్నారు. వైసిపి ప్రభుత్వ పాలనలో మడకశిర నియోజకవర్గంలో ఒక సెంటీమీటర్ రోడ్డు వేయకుండా నియోజకవర్గం అభివృద్ధిని గాలికి వదిలేశారన్నారు. స్థానిక వైసిపి మాజీ ఎమ్మెల్యే కలెక్షన్ల కోసం నియోజక అభివృద్ధిని అడ్డుకున్నారన్నారు. మడకశిరకు పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయం ఎప్పుడు మంజూరు చేస్తారని మంత్రి ఇచ్చిన హామీని ఎప్పుడు నెరవేరుస్తారని సాక్షి పత్రికలో తప్పుడు రాతలు రాశారన్నారు. అది కేవలం మడకశిర నియోజకవర్గ ప్రజలను మభ్యపెట్టడానికి ప్రజలకు అవసరమైనది రైతులకు అవసరమైన ఈ ప్రాంత చిరకాల వాంఛ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో ధర్నాలు చేసి ఈ ప్రాంతానికి ఆర్డిఓ కార్యాలయం చాలా అవసరం ఉందని గతంలో ఎన్నోసార్లు వివరించడంతో కూటమి ప్రభుత్వంలో మడకశిరకు ఆర్డిఓ కార్యాలయాన్ని మంజూరు చేసిన విషయం జీర్ణించుకోలేక, హెూం మంత్రి హామీ ఇవ్వకపోయినా మడకశిరలో పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయం అవసరం లేకున్నా సాక్షి పత్రికలో కథనం రాశానపాకపనేజ మడకశిర పట్టణంలో గతంలో మీరు రెండు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫీస్ గా విభజిస్తే అందులో ఎస్పై పోస్టింగ్ లేకుంటే అధికారంలోకి వచ్చిన తర్వాత మడకశిరకు ఎస్పైని నియమించామన్నారు. ఈ ప్రాంతంలో ఉన్న కొంతమంది వైసీపీ నాయకులకు అక్రమ కర్నాటక మద్యం అమ్మిన కేసుల గురించి కొంతమంది రౌడీషీటర్ల కేసుల గురించి పెనుగొండకు వెళ్లడానికి ఇబ్బందిగా ఉన్నందున మడకశిరకు పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయం కావాలని సాక్షి పత్రికలో కథనం రాసుకుంటే ప్రజలకు అవసరం లేకున్నా కూడా వీళ్లు అవసరముంది అని సోషల్ మీడియాలో సాక్షి పత్రికలో అసత్య రాతలు రాస్తే



ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుపై పూలవర్షం కురిపించిన దృశ్యం



టిడిపి హిందూపురం పార్లమెంటు అధ్యక్షులుగా నియమితులైన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, తిప్పేస్వామిని గజమాలతో సన్మానించిన దృశ్యం

సహించేది లేదని తీవ్రంగా హెచ్చరిస్తున్నామన్నారు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వైసీపీ సైకో బ్యాచ్ నాయకులు ఏర్పాటుచేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి గర్భిణిని హింసించి కాలితో తన్నిన వైసీపీ సైకో కూటమి ప్రభుత్వంలో మన పోలీస్ వ్యవస్థ ఇచ్చిన ట్రీట్మెంట్ భవిష్యత్తులో ఎవరు చేసినా అదేవిధంగా ఉంటుందన్నారు. సాక్షాత్తు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో దొంగతనం చేస్తే అలాంటి దొంగను అరెస్టు చేయకుండా కొంతమంది వైసిపి నాయకులు పంచాయితీ చేసి కప్పిపెడితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దొంగతనం జరిగిన కేసును ఓపెన్ చేస్తే ఆ కేసులో ముద్దాయి అయిన వ్యక్తిని జగన్మోహన్ రెడ్డి వెనకేసుకుని రావడం చిన్న దొంగతనం అనడం కేవలం వైసీపీ పార్టీ నాయకులకే చెల్లుతుందన్నారు, మడకశిర నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివ ృద్ధి కార్యక్రమాలు చేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడకుండా కూటమి నాయకులు పని చేస్తూ ఉంటే సాక్షి పత్రిక వైసీపీ నాయకులు భూతద్దం వేసుకొని వెతికిన దొరకనంత విధంగా అభివ ృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు, భవిష్యత్తులో నియోజకవర్గంలో అవినీతి జరగకుండా పనిచేస్తాం,త్వరలో రాబోతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మడకశిర నియోజకవర్గంలో నూటికి నూరు శాతం కూటమి అభ్యర్థులను గెలిపించి మడకశిర నియోజకవర్గంలో అదేవిధంగా సత్యసాయి జిల్లాలో తెలుగుదేశం పార్టీ బలోపేతం చేసే విధంగా నాయకులు కార్యకర్తలు పనిచేయాలన్నారు. సత్యసాయి జిల్లాలో ఉన్న మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు డైరెక్టర్లు అన్ని అనుబంధ కమిటీ నాయకులతో సమన్వయం చేసుకొని పార్టీ అధినాయకత్వం ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తామని అన్నారు. నాయకులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి గార్ల వెనకాల తిరిగితే పదవులు రావని గ్రామస్థాయిలో ఉన్న కార్యకర్తలను సమన్వయం చేసుకొని పార్టీ బలోపేతం చేసి ప్రజల్లో మంచి ఆలోచన ఉండేవిధంగా ఎవరు ఉంటారో అలాంటి వాళ్లకే పదవులు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,రాష్ట్ర కుంచిటిగ ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, మైనార్టీ డైరెక్టర్ భక్తర్ సాబ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి, డైరెక్టర్లు కెంచప్ప యాదవ్,ఎంఆర్ శివరాములు,మున్సిపల్ చైర్మన్ నరసింహా రాజు, అన్ని మండలాల సింగల్ విండో అధ్యక్షులు, మండల కన్వీనర్లు, క్లస్టర్ యూనిట్ ఇన్చార్జులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.





టిడిపి హిందూపురం పార్లమెంటు అధ్యక్షులుగా నియమితులైన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును అభినందిస్తున్న కార్యక్రమంలో పాల్గొన్న అగళి నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు తిప్పేస్వామి.

## బాలికల పాఠశాల మైదానం సమస్య క్షేత్రస్థాయి పరిశీలన

### పశాసన్ గావోంకి వోర్‌లో అధికారుల తక్షణ స్పందన..

**ముదిగుబ్బ, డిసెంబర్ 24:**
ముదిగుబ్బ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రశాసన్ గావోంకి వోర్ కార్యక్రమం విద్యార్థుల భద్రతకు భరోసా కల్పించే వేదికగా మారింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ తుమ్మల మనోహర్ ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రభుత్వ బాలికల హైస్కూల్‌లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ బాలికల హైస్కూల్ హెడ్‌మిస్ట్రెస్ రమాదేవి పాఠశాల ప్రాంగణంలో నీటి ఊటల కారణంగా మైదానం పూర్తిగా చిత్తడిగా మారి, విద్యార్థులు ఆటలు ఆడే సమయంలో పడి గాయాల పాలవుతున్నారని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వర్షాకాలంలో ఈ సమస్య మరింత తీవ్రమై విద్యార్థుల భద్రతకు ముప్పుగా మారుతోందని ఆమె వివరించారు. సమస్య తీవ్రతను గుర్తించిన తుమ్మల మనోహర్, ఎంపీడీవో శకుంతల, ఈఓఆర్డి మంజుల, సర్పంచ్ లక్ష్మీదేవి, ఎంఈవో రమణప్ప, ఏపీవో గోపాల్, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ ప్రసాద్లతో




సమావేశంలో మాట్లాడుతున్న తుమ్మల మనోహర్



బాలికల హైస్కూల్లో ఆట స్థలాన్ని పరిశీలిస్తున్న తుమ్మల మనోహర్, అధికారులు

కలిసి పాఠశాల మైదానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మైదానంలోని నీటి ఊటలు, గుంతలు, రాళ్లు ఉన్న ప్రాంతాలను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నీటి నిల్వకు శాశ్వత పరిష్కారంగా మ్యాజిక్ డ్రైనేజ్ విధానం అమలు చేయాలని, అదేవిధంగా మైదానాన్ని పూర్తిగా సురక్షితంగా మార్చేందుకు గ్రావెల్‌తో సర్దుబాటు పనులు చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు ఆటలు, వ్యాయామం చేసే సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని ఆయన స్పష్టం చేశారు. ప్రజల సమస్యలకు పరిపాలన దగ్గరగా ఉండేలా చేపట్టిన "పశాసన్ గాహెూంకి వోర్" కార్యక్రమం ద్వారా సమస్యలు వేగంగా పరిష్కారం అవుతున్నాయని స్థానికులు అభిప్రాయపడ్డారు. సమస్యను వెంటనే స్పందించి పరిశీలించినందుకు అధికారులను తీసుకొచ్చిన తుమ్మల మనోహర్ కు హెచ్ఎం రమాదేవి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవి చిన్నరాయుడు, ఎంఈవో రమణప్ప, ఉపాధి హామీ ఏపీవో గోపాల్, ఈఓఆర్డి మంజులతో పాటు పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు. విద్యార్థుల భద్రతే లక్ష్యంగా పరిపాలన తీసుకున్న ఈ చర్యలు ముదిగుబ్బలో ఆదర్శంగా నిలవనున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ఎమ్మెల్యే అభినందన సభకు తరలిన టిడిపి శ్రేణులు

**అమరాపురం, డిసెంబర్ 24:**
హిందూపురం పార్లమెంటు టిడిపి అధ్యక్షులుగా నియమితులైన శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు ఎమ్మెస్ రాజు మొట్టమొదటిసారిగా మడకశిర వచ్చిన సందర్భంగా అమరాపురం మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మడకశిర నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు మారుతి ప్రసాద్ ,మండల కన్వీనర్ దేవగానపల్లి కృష?మూర్తి, వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయ కుమార్ ఆధ్వర్యంలో దేశం పార్టీ శ్రేణులు అభినందన సభకు తరలి వెళ్లారు. అమరాపురం మండలం వలస, తమ్మడే పల్లి, గౌడన్న కుంట, హల్కూర్, బసవన్నపల్లి, హేమావతి, నిద్ర గట్ట, కేశివరం, అలద పల్లి పంచాయితీలలోని ప్రతి గ్రామం నుండి తెలుగుదేశం శ్రేణులు మడకశిరకు చేరుకున్నారు. ఎమ్మెస్ రాజుకు పూలమాలలతో స్వాగతం పలికారు, మాజీ మండల్ కన్వీనర్ శివ రుద్రప్ప మండల పంచాయితీ కన్వీనర్లు మంజు తారక్, బి.ఎస్. నాగరాజు, నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చెన్నప్ప, మండల్ డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి ఉపాధ్యక్షుడు హనుమంతు, వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు దాదా పీర్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రత్నశ్రీ చంద్రశేఖర్ గుప్తా, మద్దనకుంట రవి శకునప్ప, రఘు, నాగరాజు, విరూప సముద్రం మంజునాథ్, గౌడన్న కుంట గురు సిద్ధప్ప, అధిక అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఎమ్మెస్ రాజుకు ఘన స్వాగతం పలికారు.



మడకశిరలో ఎమ్మెస్ రాజుకు ఘన స్వాగతం పలుకుతున్న అమరాపురం దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు







సభకు హాజరైన అమరాపురం తెలుగు తమ్ముళ్లు. వాహనాలలో బయలుదేరిన అమరాపురం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు

## అగళి మండలంలో కొత్తగా మూడు పంచాయతీలకు ప్రతిపాదనలు

### ఎంపీడీవో జి.గంగాధర్ ..

**అగళి, డిసెంబర్ 24 :**
అగళి మండలంలో గత ఎన్నికల వరకు 13 పంచాయతీలు ఉండగా కొత్తగా కోడిపల్లి పంచాయతీని విభజించి కొత్తగా దాసే గౌడనహల్లి పంచాయతీ ఏర్పాటుకు, ఇనగలూరు పంచాయతీని విభజించి కొత్తగా దొక్కలపల్లి పంచాయతీ ఏర్పాటు, రాగే లింగనపల్లి పంచాయతీని విభజించి కొత్తగా హనుమనపల్లి పంచాయతీ ఏర్పాటు చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు ఎంపీడీవో గంగాధర్ తెలిపారు. ఈ క్రమంలో ఆర్జిహళ్ళి పంచాయతీలో ఆర్జీపల్లి,బొమ్మరసనపల్లి గ్రామాలు, కొత్త హనుమనపల్లి పంచాయతీలో హ నుమనపల్లి, నరసేగౌడన పాల్య గ్రామాలు, ఇనగలూరు పంచాయతీలో ఇనగలూరు,ఐ.తొ ణసనపల్లి గ్రామాలు,కొత్త డొక్కలపల్లి పంచాయతీలో డొక్కలపల్లి,దొక్కలపల్లి వడ్డెరపాలెం, డొక్కలపల్లి గొల్లహట్టి, హనుమయ్యనపాలెం గ్రామాలు,కోడిపల్లి పంచాయతీలో కోడిపల్లి, ముక్కడంపల్లి,ముక్కడంపల్లి గొల్లహట్టి గ్రామాలు,కొత్త దాసే గౌడనహల్లి పంచాయితీ లో దాసే గౌడనపల్లి, పూలపల్లి,జంగమరహల్లి గ్రామాలను కలిపినట్లు ఎంపీడీవో జి.గంగాధర్ తెలిపారు.



## టిడిపి పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్రీనివాస్ మూర్తి నియామకం

### అగళి మండల నాయకుల హర్షం..

**అగళి, డిసెంబర్ 24 :**
హిందూపురం పార్లమెంటరీ టిడిపి ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఇరిగేపల్లి బి శ్రీనివాస్ మూర్తిని నియమించడం పట్ల మండల టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు.అగళి మండలంలోని నాయకులు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిప్పేస్వామి, జడ్పీటీసీ ఉమేష్,సింగల్ విండో అధ్యక్షులు కుమారస్వామి,డైరెక్టర్ శివప్ప,ఎంపీపీ రేణుక కామరాజు, వైస్ ఎంపీపీ గాయత్రి హేమంత్ రాజు, సీనియర్ నాయకులు కెఎన్ రమేష్,మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు ఎం ఆర్ శివరాములు, శిల్పకెంచప్పయాదవ్. మాజీ ఎంపీపీ లు, మాజీ సింగల్ విండో అధ్యక్షులు,డైరెక్టర్ లు, సర్పంచులు,మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు మాజీ ఎంపీటీసీ లు, తెలుగు దేశం పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అందరూ నూతన పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్ మూర్తికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీనివాస్ మూర్తి సీనియర్ నాయకులని ఆయనకున్న అపార అనుభవం సమర్ధవంతమైన నాయకత్వంలో స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు సహకారంతో అగళి మండలం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి 42 సంవత్సరాలు పూర్తయిన సందర్భంలోఇప్పటివరకు మారుమూల ప్రాంతమైన అగళి మండలానికి పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా కేటాయించిన దాఖలాలు లేవు,ప్రస్తుతం పార్టీ అధిష్టానం గుర్తించి సీనియర్ నాయకులు శ్రీనివాస్ మూర్తిని టిడిపి హిందూపురం పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించడం ద్వారా అగళి మండల ప్రజలను కూడా గౌరవించినట్టయింది అందుకుగాను మండల ప్రజల తరఫున తెలుగుదేశం పార్టీ శ్రేణులు అందరి తరపున తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకి ఎమ్మెస్ రాజు వెంట ఎల్లప్పుడూ ఉండి ముందుకు నడిపిస్తున్న మడకశిర నియోజకవర్గ ప్రియతమ నాయకులు మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి కి హృదయ పూర్వకమైన కృతజ్ఞతలు తెలిపారు.



మాట్లాడుతున్న మండల నాయకులు



రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న న్యాయవాదులు

## దీక్షలకు న్యాయవాదుల సంఘీభావం

**ఆదోని, డిసెంబర్ 24**

ఆదోని జిల్లా ఏర్పాటు సాధనకై జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షల్లో ఆదోనికి చెందిన సీనియర్, జూనియర్ న్యాయవాదులు సునీత రెడ్డి , లలిత, వీరేష్, మల్లేశప్ప, సాయన్న, అబ్దుల్, ఆజాద్ శ్రీధర్ సింగ్ ,నల్లారెడ్డి, లోకేష్ పాల్గొన్నారు. బుధవారం ఉదయం దీక్షలో పాల్గొన్న వారికి సీనియర్ న్యాయవాదులు అమ్మ అబ్దుల్ రఫీ, జీవన్ సింగ్, శ్రీరాములు, లోకేష్, శ్రీనివాసులు, విజయభాస్కర్ రెడ్డి అబ్దుల్లా ,సుగుణమ్మ, విశ్వనాథ్ రెడ్డి, నాయకులు ఆదినారాయణ రెడ్డి, రఘురామయ్య, కృష్ణమూర్తి నూర్ అహ్మద్, దస్తగిరి, దేవిశెట్టి, ప్రకాష్ సంఘీభావం తెలిపారు. సంగీత విద్వాంసులు బండగౌడ్ రుద్రాక్షలు మహేష్ ,శివాజీ నాయుడు, శంకరయ్య , సుగుణమ్మ, ప్రకాష్ సంఘీభావం తెలిపారు. ఆదోని జిల్లా చేసేంతవరకు ఎన్ని సంవత్సరాలైనా నిరాహార దీక్షలు కొనసాగిస్తామన్నారు. దీక్షలకు హోల్వి మాజీ సర్పంచ్ చిన్న ఈరన్న ఉపాధ్యాయులు జగదీష్ పిడిఎఫ్ నాయకులు మల్లికార్జున పిడిఎస్ఓ నాయకులు తిరుమలేష్ గిరిధర్ సంఘీభావం తెలిపారు.

## క్రిస్మస్, న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

*జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్,,*



**ఆదోని డిసెంబర్ 24:**

క్రిస్మస్, న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. క్రిస్మస్, న్యూ ఇయర్ నేపథ్యంలో భద్రతకు సంబంధించిన అంశాలపై కర్నూలు జిల్లా ఎస్పీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. డిసెంబర్ 31 వేడుకల్లో ప్రధాన కూడళ్లలో డ్రంకెన్ డ్రైవ్, ఆకస్మిక తనిఖీలతోపాటు నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని పోలీసు అధికారులకు సూచించారు. వేడుకల నేపథ్యంలో కొందరు ఆకతాయిలు రోడ్ల పై హంగామా చేసి ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తే సహించేది లేదన్నారు. న్యూ ఇయర్ స్వాగత వేడుకలను ఆనందంగా జరుపుకోవాలన్నారు. మద్యం సేవించి అత్యుత్సాహంతో హద్దు మీరి, చట్టపరమైన కష్టాలను తెచ్చుకోవద్దన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తప్పవన్నారు.

వేడుకలను కుటుంబ సమేతంగా, ఇళ్లలో సంతోషంగా నిర్వహిం చుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్, ర్యాష్ డ్రైవింగ్ , రాంగ్ రూట్ డ్రైవింగ్, రోడ్లపై వెళ్ళేవారిని ఇబ్బందికి గురి చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైలెన్సర్లు తీసి ద్విచక్ర వాహనాలు నడపడం చేస్తూ శబ్ద కాలుష్యం చేసే వారి పై కఠినంగా వ్యవహరించాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమన్నారు. ద్విచక్ర వాహనాలు నడిపే యువకులకు హెల్మెట్ లేకుండా బయటకు పంపించరాదని, లైసెన్సులు లేని మైనర్లకు వాహనాలు ఇచ్చి బయటకు పంపించి తల్లిదండ్రులు ఇబ్బందులు పడవద్దన్నారు. రహదారి భద్రత నిబంధనలు ఉల్లంఘించి రోడ్డు ప్రమాదాల బారిన పడవద్దన్నారు. ఆయా కళాశాలలు, పాఠశాలల యాజమాన్యాలు హాస్టల్స్ లలో ఉంటున్న విద్యార్థుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## మానవాళిని సన్మార్గంలో నడిపించిన క్రీస్తు బోధనలు

*రాష్ట్ర ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు ..*
*పురపాలక శాఖ మంత్రి నారాయణ..*




**నెల్లూరు, డిసెంబర్ 24 :**

రాష్ట్ర, జిల్లా ప్రజలకు రాష్ట్ర పురపాలక ,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. 'దైవ కుమారుడు జీసస్ మానవునిగా జన్మించిన రోజును ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ పండుగగా జరుపుకుంటున్నామని. ఏసుప్రభువు జీవనం అందరికీ ఆదర్శప్రాయం అని అన్నారు. తన బోధనల ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించేలా మార్గనిర్దేశం చేశారని. నిస్సహాయులపై కరుణ, సాటివారిపై ప్రేమ, క్షమా, సహనం, దాతృత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలు ఉన్నాయన్నారు.ఎల్లప్పుడూ ఆ కరుణామయుని ఆశీస్సులు, దీవెనలు ప్రజలకు ఉండాలని మంత్రి నారాయణ ఆకాంక్షించారు.

## జీసస్ ఆశీసులతో ప్రజలు సంతోషంగా జీవించాలి

*ఎంపీ వేమిరెడ్డి క్రిస్మస్ శుభాకాంక్షలు..*


**నెల్లూరు, డిసెంబర్ 14:**



కరుణ,క్షమ,ప్రేమ,సహనం, దయాగుణం ప్రజలకు ఏసుక్రీస్తు తన జీవితం ద్వారా అందించిన మహోన్నత విలువలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు.గురువారం క్రిస్మస్ సందర్భంగా జిల్లా ప్రజలకు, క్రిస్టియన్ సోదరులకు,కూటమి నాయకులకు, కార్యకర్తలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.బాధల్ని ఓర్చుకుని తనను నమ్మిన ప్రజల కష్టనష్టాల్లో భాగం పంచుకుని ప్రాణత్యాగం చేసిన ఏసుక్రీస్తు జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. కష్టంలోనే విజ్ఞానం వికసిస్తుందన్న సందేశాన్ని ఇచ్చి అందరినీ సన్మార్గం వైపు నడిపించారని చెప్పారు.సాటి మనిషికి చేతనైనంత సాయం, పొరుగువారిపై ప్రేమ, ప్రతికార్యంలోనూ త్యాగం ఆయన చూపిన బాట అని, ప్రతి ఒక్కరూ క్రీస్తు మార్గంలో పయనించి సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. క్రీస్తు బోధనలు ఎప్పటికీ ఆచరణీయమని,ఆయన కృప, కరుణ అందరిపై ఉండాలని ఎంపీ వేమిరెడ్డి ఆకాంక్షించారు.

## క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలి

*జిల్లా ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు ..*
*కలెక్టర్ హిమాన్షు శుక్లా..*



**నెల్లూరు, డిసెంబర్ 24 :**

జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ హిమాన్షు శుక్ల క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమ, సేవాతత్పరత, క్షమా గుణాన్ని బోధించిన ఏసుక్రీస్తు జన్మదినమైన క్రిస్మస్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు కూడా క్రీస్తు జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నిజాయితీగా జీవించాలని, అందరం కలిసి మెలిసి ఐక్యత చాటుకుంటూ సమాజంలో స్ఫూర్తివంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు. జిల్లా ప్రజలందరిపై ఏసుక్రీస్తు ఆశీస్సులు మెండుగా ఉండి ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

***క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లు..***

జిల్లా ప్రజలకు జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ప్రేమ, క్షమాపణ,దయ, శాంతి, సహనం వంటి సద్గుణాలతో ప్రతి ఒక్కరు కూడా క్రీస్తు చూపిన సన్మార్గంలో పయనించాలని జాయింట్ కలెక్టర్ పిలుపునిచ్చారు.







విద్యార్థుల ప్రదర్శన విద్యార్థులు వేషాల్లో ఉన్న దృశ్యం

## కిసాన్ దివాస్, సపోజ్ క్రిస్మస్ వేడుకలు

**ఆదోని, డిసెంబర్ 24:**





విద్యార్థుల ప్రదర్శన

నారాయణ పాఠశాలలో కిసాన్ దివాస్, సపోజ్ క్రిస్మస్ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ముందుగా రైతుదినోత్సవారింర ఘనంగా జరుపుకున్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏజిమ్ రమేష్ కుమార్ , నారాయణ పాఠశాల ప్రధానోపాధ్యాయులురాల లక్ష్మి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏజిమ్ రమేష్ రైతు ఈ దేశానికి వెన్నముఖలాంటి వారున్నారు. ఉద్యోగికి సెలవు వచ్చిననా, కంపెనీలకు తాళం పడినా ప్రభుత్వాలు స్తంభించినా ఆగిన ప్రపంచాన్ని నడిపించేందుకు పరిగెత్తే వాడే రైతన్న అని అన్నారు. పండుగ అంటే లోక రక్షకుడైన యేసుక్రీస్తు జన్మదినాన్ని ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 25వ తేదీన జరుపుకునే ముఖ్యమైన పండుగ అన్నారు. క్రైస్తవులు ప్రేమ, శాంతి, క్షమ, దయ వంటి విలువలను చాటడానికి, కుటుంబ సభ్యులు, స్నేహితులు కలిసి పండుగ చేసుకుంటారన్నారు. లక్ష్మి రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం అనే పదంలోనే సాయం ఉందని, అగ్రికల్చర్ అనే మాటలోనే కల్చర్ ఉందన్నారు. ప్రపంచానికి కల్చర్‌ని సాయం చేసే గుణాన్ని నేర్పిన ఒకే ఒక్క స్ఫూర్తి ప్రధాత రైతన్న అని అన్నారు. క్రిస్మస్ చెట్లు అలంకరించడం, బహుమతులు ఇచ్చిపుచ్చుకోవడం, ప్రార్థనలు చేయడం, శాంతా క్లాజ్ సంప్రదాయాలు వంటివి ఈ వేడుకలో ప్రధానమైనవన్నారు. ఏసుక్రీస్తు జననం: క్రీ.శ. 2000 సంవత్సరాల క్రితం, బేత్లెహేమ్ నగరంలో కన్య మర్యం గరానే యేసుక్రీస్తు జన్మించారన్నారు. ఆయన మానవాళిని రక్షించడానికి దేవుడు భూమిపై జన్మించాడని నమ్మకం ఆయన జన్మించిన రోజు డిసెంబర్ 25 కాబట్టి, ఆ రోజును క్రిస్మస్ పండుగగా జరుపుకుంటారన్నారు. ఈ పండుగ ప్రధాన సందేశం ప్రేమ, శాంతి, ఐక్యత. యేసు బోధించిన దయ, క్షమాగుణాలను గుర్తుచేసుకుంటారన్నారు. అనంతరం శాంటాక్లాస్ విద్యార్థులకు చాక్లెట్స్ పంచారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయిని ఉపాధ్యాలు పాల్గొన్నారు..





రైతుల వేషధారణలో విద్యార్థులు

## సిబ్బంది వసతి గృహాల పరిశీలన

### దేవదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్..

**శ్రీశైలం, డిసెంబర్ 24 :**



శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో సిబ్బంది వసతి గృహాలను పరిశీలిస్తున్న దేవదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్

శ్రీశైలం ప్రాజెక్టుకాలనీలో దేవస్థానం నిర్మించిన సిబ్బంది వసతిగృహాలను దేవదాయశాఖ కమిషనర్ కె. రామచంద్రమోహన్ దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వసతి గృహ సముదాయాలలో వెంటనే అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వాహనాల పార్కింగు కూడా తగు ఏర్పాట్లు ఉండాలన్నారుఅంతర్గత రహదారులతో పాటు గృహ సముదాయంలో తగినంతగా వీధిలైట్లను ఏర్పాటు, వసతిగృహాల పరిసరాలలో పచ్చదనం కోసం మొక్కలను నాటాలని ఆదేశించారు. ముఖ్యంగా కదంబం, బాదం, వేప మొదలైన చెట్లను నాటేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా వసతిగృహాల సముదాయం వద్ద చిన్న ఆలయాన్ని నిర్మించేందుకు ప్రతిపాదనలు రూపొందించాలన్నారు. కార్యక్రమంలో దేవదాయశాఖ చీఫ్ ఇంజనీరుజి.వి.ఆర్.శేఖర్, దేవదాయశాఖ స్థపతి పి. పరమేశ్వరప్ప, దేవదాయశాఖ శిల్పవిభాగపు సలహాదారు ఎస్. సుందర్‌రాజన్, దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.









శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో సిబ్బంది వసతి గృహాలను పరిశీలిస్తున్న దేవదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్

## వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

### మండల వ్యవసాయాధికారి అమర్నాథరెడ్డి ..

**దువ్వూరు, డిసెంబర్ 24 :**

దువ్వూరు మండలంలోని వరి పండించిన రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం మద్దతు ధరతో కూడిన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయాధికారి తెలిపారు. బుధవారం చిన్న సింగినపల్లి గ్రామంలో నిర్వహించిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. ?మండలంలోని ఎం. ఎర్రబెల్లి, దువ్వూరు గ్రామాల్లో రెండు వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని అధికారులు వెల్లడించారు. మద్దతు ధర: ప్రభుత్వం నిర?యించిన క్వింటా మద్దతు ధర రూ. 2320 ప్రకారం కొనుగోలు చస్తామన్నారు. తేమ శాతం, రైతులు తమ ధాన్యాన్ని ఆరబోసి, తేమ శాతం 17% లోపు ఉండేలా చూసుకోవాలన్నారు. రెతులు ముందుగా తమ సమీపంలోని రైతు సేవా కేంద్రం వద్ద తేమ శాతాన్ని పరీక్షించుకుని, అనంతరం డీసీఎంఎస్ ద్వారా ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించవచ్చునన్నారు. ప్రస్తుతం రబీ సీజన్‌లో సాగు చేస్తున్న మినుము, జొన్న, మొక్కజొన్న, వేరుశనగ, నువ్వులు, శనగ తదితర పంటలను రైతులు తప్పనిసరిగా ఈ-క్రాప్ చేసుకోవాలని ఏఓ సూచించారు. పంట నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు, బీమా వర్తిస్తాయని స్పష్టం చేశారు.

వేరుశనగ సాగు చేసే రైతులు అధిక దిగుబడి కోసం జిప్సం వాడాలని అధికారులు కోరారు. పంట కాలం 35 నుండి 50 రోజుల మధ్యలో ఉన్నప్పుడు ఎకరాకు 200 కేజీల జిప్సం వేసుకోవాలి. 50 కేజీల జిప్సం బస్తా సబ్సిడీపై కేవలం రూ. 120/- లకే మండల వ్యవసాయ కార్యాలయంలో అందుబాటులో ఉందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ సహాయకులు నరసింహ, గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.





పోలం బడి కార్యక్రమంలో పాల్గొన్న ఏవో అమర్నాథరెడ్డి



## టీడీపీ జిల్లా అధికార ప్రతినిధిగా నరవ శశిరేఖ

**పెద్దకడబూరు, డిసెంబర్ 24 :**

టీడీపీ కర్నూలు జిల్లా అధికార ప్రతినిధిగా పెద్దకడబూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ నరవ శశిరేఖ నియమితులయ్యారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను టీడీపీ అధిష్టానం ప్రకటించింది. బుధవారం కర్నూలులో టీడీపీ జిల్లా కమిటీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా అధికార ప్రతినిధిగా నియమితులైన నరవ శశిరేఖ మాట్లాడుతూ జిల్లాలో టీడీపీ బలోపేతానికి సైనికురాలుగా పని చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. అలాగే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో తీసుకెళ్లుతానని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధిని ఓర్వలేక దుష్ప్రచారం చేస్తున్న వైసీపీ కుట్రలను ప్రజలకు వివరించడంలో ముందుంటానని తెలిపారు. తనపై నమ్మకంతో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధిగా నియమించిన టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబుకు, మంత్రి నారా లోకేష్ కు నరవ శశిరేఖ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ జిల్లా అధికార ప్రతినిధిగా నియమితులైన నరవ శశిరేఖకు మండలంలోని పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**విజయవాడ, డిసెంబర్ 24 :**

ఏసుక్రీస్తు బోధనలు ఆదర్శ జీవనానికి మార్గమని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. క్రిస్మస్ సందర్భంగా బుధవారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాయలం ఎన్టీఆర్ భవన్ లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ , క్రిస్టియన్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎంపీ కేశినేని శివనాథ్ పాల్గొని కేక్ కట్ చేసి.. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మత పెద్దలు ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ప్రపంచానికి ప్రేమ, శాంతి ,సేవ అనే విలువలను అందించిన ఏసుక్రీస్తు నుంచి ప్రతి ఒక్కరూ స్ఫూర్తి పొందాలన్నారు. ప్రపంచంలో జరిగే అతిపెద్ద పండుగ క్రిస్మస్ అన్నారు. క్రీస్తు బోధనలు, ఆయన చూపి బాటను అంతా అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ కె.నాగుల్ మీరా, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బొప్పన భవకుమార్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, ఎన్టీఆర్ జిల్లా క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు ఉర్ల మోహనరావు, ఎన్టీఆర్ జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు గొర్తి శ్రీనివాస చక్రవర్తి, టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి పరిశపోగు రాజేష్ (దళిత రత్న), స్టేట్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు బుద్దకోళ్ల ప్రేమరాజు, మరనాత విశ్వాస సమాజం పాస్టర్ విశ్వప్రసాద్, పాస్టర్ డెవిడ్ బ్రెన్ హెూమ్, గ్రేస్ మినిస్ట్రీయస్ బిషప్ ఎలిషా, వన్ టౌన్ పాస్టర్ పెలోషిఫ్ అధ్యక్షుడు మ్యాథూస్, రాష్ట్ర క్రిస్టియన్ సెల్ నాయకుడు ఇత్తడి చార్లెస్, చాట్ల రాజశేఖర్, సంకె విశ్వనాథం, మాదిగాని గురునాథం,ఎన్టీఆర్ జిల్లా ఎన్.ఐ.ఆర్.డి అర్బన్ కో-ఆర్డినేటర్ వల్లభనేని నరసింహాచౌదరి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కంచి కామకోటి పీఠాధిపతిని కలిసిన జొన్నవాడ ఆలయ ధర్మకర్త ప్రత్యూష పవన్

**నెల్లూరు, డిసెంబర్ 24 :**

బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడలోని ప్రసిద్ధ, పురాతన ఆలయ ధర్మకర్త సూరయపాలెం ప్రత్యూష పవన్ ఈరోజు జొన్నవాడ ఆలయ చైర్మన్ తిరుమూరు అశోక్ రెడ్డి గారు మరియు, ధర్మకర్త మండలి సభ్యులు, కుటుంబ సభ్యులతో కలిసి తమిళనాడు రాష్ట్రం కంచిలో ఉన్న కంచి కామకోటి పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామివారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ ఆధ్యాత్మిక భేటీ సందర్భంగా ధర్మకర్త ప్రత్యూష పవన్ స్వామివారి ఆశీస్సులు తీసుకుని, జొన్నవాడ ఆలయానికి సంబంధించిన ప్రస్తుత అభివృద్ధి కార్యక్రమాలు, భక్తులకు కల్పిస్తున్న వసతులు, సౌకర్యాలు, అలాగే రానున్న రోజుల్లో చేపట్టబోయే విశేష పూజలు, యాగాలు, ధార్మిక సభలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల గురించి సవివరంగా వివరించారు. దీనికి స్పందించిన పీఠాధిపతి శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామివారు జొన్నవాడ ఆలయానికి ఉన్న ప్రాచీన చరిత్ర, ఆధ్యాత్మిక వైభవాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. భక్తుల విశ్వాసానికి నిలువెత్తు ప్రతీకగా నిలుస్తున్న జొన్నవాడ ఆలయ అభివృద్ధికి తన ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. ఆలయ సంప్రదాయాలు, ఆగమ శాస్త్రాలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించాలంటూ విలువైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆలయ పరిపాలన, ధార్మిక ఆచారాలు, భక్తుల సౌకర్యాల విస్తరణపై పీఠాధిపతితో సానుకూల, ఆలోచనాత్మక చర్చ జరిగింది. అనంతరం ధర్మకర్త మండలి చైర్మన్ గారు, ధర్మకర్తలు మరియు వారి కుటుంబ సభ్యులు కలిసి స్వామివారి ఆశీర్వచనాన్ని స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో పలువురు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొని ఈ ఆధ్యాత్మిక భేటీని అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. జొన్నవాడ ఆలయ అభివృద్ధికి ఈ భేటీ ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని భక్తులు అభిప్రాయపడ్డారు.

# పోలవరం ప్రాజెక్ట్ పనుల పరిశీలన

**పీపీఏ బృందం**

**పోలవరం, డిసెంబర్ 24:**
పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతున్న తీరుపట్ల పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ (పీపీఏ) బృందం సంతృప్తి వ్యక్తం చేసింది. పీపీఏ బృందం సీఈఓ యోగేష్ పైతాన్కర్ నేతృత్వంలో బుధవారం ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతంలో పర్యటించింది. ఈ బృందంలో సీఈఓ పైతాన్కర్ తోపాటు అథారిటీ సభ్య కార్యదర్శి ఎం రఘురాం, చీఫ్ ఇంజనీర్లు (పవర్ ) సి వి సుబ్బయ్య, ఎం రమేష్ కుమార్ (పీ అండ్ డి ), డైరెక్టర్ కె శంకర్ తదితరులు ఉన్నారు. వీరికి జలవనరుల శాఖ ఈ ఎన్ సి కే నరసింహమూర్తి, ఎంఈఐఎల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఏఎస్వీ సతీష్ బాబు ప్రాజెక్ట్ నిర్మాణ పురోగతిని వివరించారు. ఉదయం పదకొండు గంటలకు పోలవరం ప్రాజెక్ట్ కు చేరుకున్న పీపీఏ బృందం మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతంలో పర్యటించింది. పైతాన్కర్ సీఈఓగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలి పర్యటన కావటంతో ఆయన అన్ని నిర్మాణాలను పరిశీలించారు. వాటి పురోగతి గురించి తెలుసుకున్నారు. అవగాహన చేసుకున్నారు. తనకు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఎం ఈ ఐ ఎల్ నిర్మిస్తున్న పోలవరం జల విద్యుత్ కేంద్రంను కూడా ఆయన పరిశీలించారు. జల విద్యుత్ కేంద్రం నిర్మాణ పురోగతిని ఎంఈఐఎల్ సిఓఓ సతీష్ బాబు పీపీఏ బృందానికి వివరించారు. పీపీఏ బృందం పర్యటనలో క్వాలిటీ కంట్రోల్ చీఫ్ ఇంజనీర్ కే శేషుబాబు, ఎస్ ఈ కే రామచంద్రరావు, క్వాలిటీ కంట్రోల్ ఎస్ఈ తిరుమలరావు, ఈఈ కే బాలకృష్ణ, జిఎం ఏ గంగాధర్, డిజిఎం మురళి పమ్మి క్వాలిటీ కంట్రోల్ ఈఈలు నరసింహారావు, ప్రేంచంద్, డీఈలు నిర్మల, శ్రీకాంత్, విజయకుమార్, క్వాలిటీ కంట్రోల్ డీఈ శివప్రసాద్ తదితరులు పాల్గొని పనుల వివరాలను వారికి వెల్లడించారు. అంతకు ముందు పీపీఏ బృందం నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు.
పీపీఏ బృందం పోలవరం ప్రాజెక్ట్ స్పిల్ వే, డయాఫ్రమ్ వాల్, గ్యాప్ 1,2, ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్, జలవిద్యుత్ కేంద్రం పనులను పరిశీలించింది. ప్రతి పని పూర్తి చేసేందుకు నిర్దేశించిన గడువు గురించి జలవనరుల శాఖ, ఎం ఈ ఐ ఎల్ ప్రతినిధులు వివరించారు. కేంద్ర జలవనరుల శాఖ, జలసంఘం, రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తున్నామని ప్రభుత్వ, నిర్మాణ రంగ సంస్థ ప్రతినిధులు పీపీఏ బృందానికి వివరించారు. 2027 లో గోదావరి నది పుష్కరాలు ప్రారంభమయ్యే నాటికి ప్రోజెక్టును పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించటంతో అందుకు అనుగుణంగా ప్రణాళిక రూపొందించుకుని పనిచేస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందున ఎలాంటి జాప్యం లేకుండా నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం పనులు పూర్తి చేయాలని అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులకు పైతాన్కర్ సూచించారు .

# నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం

**విజయవాడ, డిసెంబర్ 24 :**
ఎన్టీఆర్ జిల్లాలో ఇప్పటి వరకు ఏ ఎంపీ స్వయం ఉపాధి రంగంలో కేంద్ర సంస్థలు అందించే నైపుణ్యాభివృద్ధి శిక్షణకు ఏ మహిళలను పంపించలేదని...ఎస్.హెచ్.జి మహిళల జీవనోపాధి మెరుగుపర్చేందుకు ఎంపీ కేశినేని శివనాథ్ తన సొంత నిధులతో హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి లో శిక్షణ ఇప్పించటం చాలా గొప్ప విషయమంటూ ఎంపీ కేశినేని శివనాథ్ కృషి ని ఎమ్మెల్యేలు బొండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్ అభినందించారు. అలాగే ఎంపీ కేశినేని శివనాథ్ సీఎం చంద్రబాబు ప్రతి కుటుంబానికి ఒక పారిశ్రామిక వేత్త వుండాలన్న ఆలోచనలకు ప్రతిరూపమే ఎస్.హెచ్.జి మహిళలకు ఎన్.ఐ.ఆర్.డి లో నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం అన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ సారథ్యంలో కేశినేని ఫౌండేషన్, ఎన్వు ఇండియా మరియు ఎన్.ఐ.ఆర్.డి సంయుక్త ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా మెప్మా ఎస్.హెచ్.జి మహిళలకు ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో చెదలు-బొద్దింకలు-దోమల నివారణ చర్యలపై శిక్షణా కార్యక్రమం జరిగింది.
ఈ శిక్షణా ముగింపు కార్యక్రమం బుదవారం ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీ కేశినేని శివనాథ్ తో పాటు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా మూడు రోజులు శిక్షణ ను విజయవంతంపూర్తి చేసిన 50 మంది మహిళలకు సర్టిఫికెట్స్ అందజేశారు. అలాగే చెదలు-బొద్దింకలు-దోమల నివారణ చర్యలపై శిక్షణను అందించిన ఎన్.ఐ.ఆర్.డి ఫెస్ట్ మేనేజ్మెంట్ ట్రైనీ కో ఆర్డినేటర్ ఉదయ్ మీనన్, కీటకాల మేనేజ్మెంట్ ట్రైనర్ జి.ఎస్.ఎస్.ప్రకాష్ లను ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి జిల్లాలోని మెప్మా, డ్వాక్రా మహిళలకు ఆర్థిక పరమైన సహకారం లభిస్తుందని, అయితే స్వయం ఉపాధి రంగంలో ఏ వ్యాపారం చేయాలి...అందుకు ఎక్కడ శిక్షణ తీసుకోవాలనే వాటిపై వారికి అవగాహన లేదన్నారు. అందుకే కేశినేని ఫౌండేషన్ ఎన్.ఐ.ఆర్.డి సహకారంతో ఎస్.హెచ్.జి మహిళలకు నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్లాస్టిక్ వాడకం నిషేధం కావటంతో పేపర్ ఉత్పత్తులకు, జ్యూట్ బ్యాగులకు మార్కెట్లో మంచి గిరాకీ వుంది. అందుకే ఆ ఉత్పత్తులతో పాటు వర్మికంపోస్టింగ్, , బయో పెస్టిసైడ్స్ అండ్ నీమ్ బేస్డ్ ప్రొడక్ట్స్ , వర్మికంపోస్ట్, మష్రూమ్ కల్టివేషన్ అండ్ ప్రాసెస్, హనీ మేకింగ్ ప్రాసెసింగ్, సోయా అండ్ మిల్లెట్ ప్రొడక్ట్స్ ప్రిపరేషన్, లీఫ్ ప్లేట్ అండ్ కప్ మేకింగ్, డైయింగ్ అండ్ వీవింగ్ ఆఫ్ ఫ్యాబ్రిక్స్ , హ్యాండ్ మేడ్ పేపర్, ట్రైబుల్,ఫ్యాషన్ అండ్ పేపర్ జ్యువెలరీ , హోమ్ బేస్ట్ ప్రొడక్ట్స్‌పై శిక్షణ ఇచ్చారు.
ఈ డిసెంబర్ లోనే దాదాపు 400 మంది ఎస్.హెచ్.జి మహిళలకు ఎన్.ఐ.ఆర్.డి లో శిక్షణ ఇప్పించటం జరిగిందన్నారు. వీరికి శిక్షణ ఇప్పించటమే కాకుండా వారు తయారు చేసే వస్తువులకు కూడా మార్కెటింగ్ సపోర్ట్ అందిస్తామని భరోసా ఇచ్చారు. డ్వాక్రా బజార్లు, మెప్మా బజార్లు ఏర్పాటు చేసి రోటేషన్ పద్దతిలో వారం రోజులు ఉచితం ఎస్.హెచ్.జి మహిళలకు ఇచ్చే విధంగా కృషి చేస్తున్నాట్లు తెలిపారు. అర్బన్ ఎస్.హెచ్.సి, డ్వాక్రా మహిళలకు మూడు రోజులు చెదలు-బొద్దింకలు-దోమల నివారణ చర్యలపై శిక్షణ ఇప్పించామన్నారు.



అయ్యప్ప స్వామి ఊరేగింపు చేపట్టుతున్న దృశ్యం. వెండి రథంలో ఊరేగుతున్న అయ్యప్ప స్వామి

# ఘనంగా అయ్యప్ప స్వామి మండల పూజ

**పోటెత్తిన భక్తులు ..**

**రోళ్ల , డిసెంబర్ 24 :**
స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం మండల పూజ ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచినే అయ్యప్ప స్వామి మాల ధరించిన భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు జరిపించారు. స్వామివారికి అభిషేకం తో పాటు శ్రీ గణపతి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి శ్రీ మాలికపురోత్తమ్మ సమేత శ్రీ అయ్యప్ప స్వామి మండల పూజ కార్యక్రమం కనువిందుగా జరిగింది.నవగ్రహ మృత్యుంజయ పడిపూజ పూర్ణాహుతి హెూమాలు నిర్వహించారు అనంతరం అయ్యప్ప స్వామిని ప్రత్యేకంగా అలంకరించిన వెండి రథం లో ఉంచి మేళతాళాలతో వాయిద్యాల నడుమ మండల కేంద్రంలోని పురవీధుల గుండా ఊరేగింపు చేపట్టారు. భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి భజన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అగ్నిగుండ మహెూత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్ల పూజ కార్యక్రమం కూడా చేపట్టారు. మండల పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాద వినియోగంతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



అయ్యప్పస్వామి దేవాలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు. హెూమం నిర్వహిస్తున్న స్వాములు

# వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనానికి ఐఎఎస్, ఐపిఎస్‌లకు ఆహ్వానం

**శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్త గోవిందరాజు ..**

**రోళ్ల, డిసెంబర్ 24 :**
మండలంలోని కొత్త తిరుపతిగా వెలుగొందుతున్న శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయం లో ఈనెల 30 న వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని నిర్వహించే ఉత్తర ద్వార దర్శనానికి పుట్టపర్తి లోని జిల్లా కలెక్టర్ శ్రీ శ్యాంప్రసాద్ ని జాయింట్ కలెక్టర్ శ్రీ మౌర్య భరద్వాజ్ ని డి ఆర్ ఓ అడిషనల్ ఎస్పీ శ్రీ అంకిత సురాణ స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ వెంకటేష్ ని ఆలయ ధర్మకర్త గోవిందరాజు తోపాటు బిజెపి రాష్ట్ర నాయకులు ఎస్ చంద్రశేఖర్,వెంకటేష్ తదితరులు బుధవారం వారి వారి కార్యాలయాల్లో ఆహ్వానించారు.



డాక్టర్ శ్యాంప్రసాద్‌కు ఆహ్వాన పత్రిక అందిస్తున్న ఆలయ ధర్మకర్త గోవిందరాజు



జిల్లా స్థాయి అధికారులకు ఆహ్వాన పత్రికను అందిస్తున్న ఆలయ ధర్మకర్త గోవిందరాజు

# ఘనంగా ఎం.జే.ఎం పాఠశాల వార్షికోత్సవం

**ఆటల పోటీల విజేతలకు బహుమతులు..**

**అమరాపురం, డిసెంబర్ 24:**
అమరాపురం సమీపంలో ఉన్న ఎం.జె.ఎం. పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాల అధ్యక్షులు మదన్ కుమార్ జైన్, కార్యదర్శి వనమాల ప్రసాద్ జైన్ ,కమిటీ సభ్యులు పద్మిని పద్మరాజు జైన ఆధ్వర్యంలో జరిగింది. గ్రామ సచివాలయ ఆవరణలో ఎం. జే.ఎం పాఠశాల వార్షికోత్సవ సభలో మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మాజీ మండల్ కన్వీనర్ శివ రుద్రప్ప, అమరాపురం ఎస్.ఐ. ఇషాక్ బాషా పాల్గొని వారు మాట్లాడుతూ తల్లితండ్రులు తమ పిల్లలను బాగా చదివించాలని, తమ పిల్లలు అభివృద్ధి చెందుతారని వారు పేర్కొన్నారు. అమరాపురం ఎస్సై.ఇషాక్ బాషా, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మాజీ మండల కన్వీనర్ శివ రుద్రప్పకు పాఠశాల తరపున శాలువాలు, పూలమాలలతో సన్మానం చేశారు. ఆట పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సల్మాన్ షాప్ జి ,ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.




అమరాపురం ఎస్సై ఇషాక్ బాషాను సన్మానిస్తున్న దృశ్యం




కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మండల కన్వీనర్ శివ రుద్రప్ప ఎస్సై ఇషాక్ బాషా




భక్తి పాటలు పాడుతున్న విద్యార్థినీలు. విద్యార్థుల డాన్స్ ప్రదర్శన

# క్రిస్మస్ శుభాకాంక్షలు

**పాతపట్నం జనసేన నాయకురాలు కొరికాన భవాని**

**హిరమండలం , డిసెంబర్ 24 :**
క్రైస్తవ సోదరులకు పాతపట్నం నియోజకవర్గం జన సేన నాయకురాలు కొరికాన.భవాని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుక్రీస్తు మానవత్వానికి దైవత్వానికి వారిది అని, మనకు ప్రేమ క్షమ,దయ సేవా భావాలను బోధించారని తెలిపారు.బుధవారం కొరికాన భవాని పంపిణీ చేసిన కేక్, వస్త్రాలు క్రిస్మస్ కానుకలు బుధవారం హిరమండలం మండలం లోని చర్చి లకు పార్టీ నాయకులు వరపల.యోగేశ్వరరావు ద్వారా అందజేశారు.ఈ కార్యక్రమం లో జన సేన నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



క్రిస్మస్ కానుకలు అందజేస్తున్న జనసేన నాయకులు యోగేశ్వరరావు

# 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

**బద్వేలు, డిసెంబర్ 24 :**
కడప జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ ప్రధాన కార్యాలయంలో డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే నూతన సంవత్సరం బ్యాంకు అభివ ృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. 4500 కోట్ల రూపాయలు లక్ష్యంగా చేసుకొని కచ్చితంగా నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవటానికి ప్రతి ఉద్యోగి తన వంతు కృషి చేయాలని సూచించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సకాలంలో రుణాలు మంజూరు చేసి ఇటు రైతాంగానికి అటు బ్యాంకు అభివ ృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.




క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి

# గ్రీన్ వ్యాలీ పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**రామకుప్పం, డిసెంబర్ 24:**
మండల పరిధిలోని రాజుపేటలోని గ్రీన్ వ్యాలీ పబ్లిక్ స్కూల్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం స్కూల్ లో జెర్మియా చర్చ్ ఫాదర్ వజ్రం ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు విద్యార్థిని, విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు. ఫాదర్ వజ్రం ప్రార్థనలు ఆలపించారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జ్యోతిశ్వర్ గాంధీ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



కిస్మిస్ వేడుకలు జరుపుకుంటున్న గ్రీన్ వ్యాలీ స్కూల్ విద్యార్థులు

# విజలాపురం రెవెన్యూ సమస్యలు పరిష్కరించండి

**రామకుప్పం, డిసెంబర్ 24:**
మండలంలోని విజలాపురం పరిధిలోని రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మునస్వామి స్థానిక నేతలతో కలిసి తహసిల్దార్ కౌలేష్ కు విన్నవించారు. బుధవారం ఎమ్మార్వో కార్యాలయంలో భూ సమస్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో చేసిన తప్పిదాలను ఆన్లైన్ రికార్డులు పరిశీలించాలన్నారు. ఒకరి భూమి మరొకరికి, పేర్లు మారడం తదితర వాటిని పరిశీలించి నిరుపేదల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకట్రామ గౌడు, మాజీ సర్పంచులు శ్రీనివాసులురెడ్డి,రామ్మూర్తి, జయశంకర్, రామకృష్ణప్ప, అల్లి శీన తదితరులు పాల్గొన్నారు.



తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సమస్యలపై సమీక్షిస్తున్న నేతలు

# పాస్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ కానుక

**అమరావతి, డిసెంబర్ 24 :**
పాస్టర్లకు కూటమి ప్రభుత్వం క్రిస్మస్ కానుకను అందించింది. పాస్టర్లకు నెలవారీ అందించే గౌరవ వేతనాలను జమ చేసింది. 24వ తేదీ సాయంత్రంలోపు గౌరవ వేతనాలు చెల్లిస్తామని సెమీ క్రిస్మస్ రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలోని 8,418 మంది పాస్టర్లకు గౌరవ వేతనం నిధులు బుధవారం విడుదల చేశారు. 2024 డిసెంబర్ నుంచి ఈ ఏడాది నవంబర్ వరకు మొత్తం రూ.50.50,80,000ను రాష్ట్ర ప్రభుత్వం పాస్టర్ల ఖాతాలో వేసింది. దీంతో ఒక్కో పాస్టర్‌కు నెలకు రూ.5,000 చొప్పున ఒకొక్కరికి 12 నెలల మొత్తం రూ.60,000 అందించింది.



పార్లమెంట్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన
లాలెప్పను సత్కరిస్తున్న టిడిపి నాయకులు శ్రేణులు

# అనంతపురం పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షలుగా కలేకూర్తి లాలెప్ప ఎంపిక

**కనేకల్, డిసెంబర్ 24:**
తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కనేకల్ మండలం మాజీ కన్వీనర్ లాలెప్పను అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షుడిగా పార్టీ అధిష్టానం నియమించింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర నాయకత్వం అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. ఈ సందర్భంగా మండలం టిడిపి నాయకులు కార్యకర్తలు లాలెప్పను పూలమాలతో శాలువాతో సత్కరించారు. సుదీర్ఘకాలంగా తెలుగుదేశం పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తూ, పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేసిన లాలెప్పకు ఈ పదవి దక్కడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర సగర సంఘం వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ చైర్మన్ ఆనంద్ రాజ్ మాట్లాడుతు. మండలంలో పార్టీ కార్యకలాపాలను చురుకుగా నిర్వహిస్తూ, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన నాయకుడిగా ఆయనకు మంచి గుర్తింపు దక్కిందన్నారు.
ఈ సందర్భంగా లాలెప్ప మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఇంతటి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినేతకు, రాష్ట్ర నాయకత్వానికి రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతపురం పార్లమెంట్ పరిధిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలతో కలిసి అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. లాలెప్ప నియామకంతో జిల్లాలో తెలుగుదేశం పార్టీకి మరింత బలం చేకూరుతుందని నాయకులు, కార్యకర్తలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాబుసాహెబ్, సహకార బ్యాంక్ అధ్యక్షుడు చంద్రశేఖర్ గుప్తా, మార్కెట్ యార్డ్ అడ్వైజర్ చాంద్ బాషా, మారే%శీ%పల్లి నాగప్ప, కురబ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ దీపాల అలంకరణలో యాడికిలోని సిహెచ్ఐ చర్చి

# క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన చర్చిలు

**యాడికి, డిసెంబర్ 24:**
క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని యాడికి, మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఉన్న చర్చిలను విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. యాడికి సిహెచ్ఐ చర్చి. అగాపే చర్చి, రాయల చెరువు. వేమలపాడు, కోన ఉప్పలపాడు, వి పెండేకల్ గ్రామాలలో ఉన్న చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. బుధవారం అర్ధరాత్రి క్రైస్తవులు చర్చిలో ఏసుప్రభు జనన వేడుకల సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. వచ్చే ఏడాది జనవరి రెండవ తేదీ వరకు ఇలాగే చర్చిలలో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించడానికి ఆయా చర్చిల పాలకవర్గ సభ్యులు ఏర్పాటు చేసుకున్నారు.



విద్యుత్ దీపాల అలంకరణలో యాడికిలోని సిహెచ్ఐ చర్చి

# పరిశుభ్రతపై పర్యవేక్షణ

**ఎంపీడీవో లక్ష్మీకాంత్**

**రామకుప్పం, డిసెంబర్ 24:**
మండలంలోని పులిమడుగు తాండ గ్రామంలో పరిశుభ్రతపై ఎంపీడీవో లక్ష్మి కాంత్ పరివేక్షించారు. బుధవారం గ్రామంలో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఇ ఆటోలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతారని వెంటనే శుభ్రం చేసేలా పంచాయతీ సిబ్బంది కీ సూచించారు. ఇంటింటా చెత్త సేకరించి తడి చెత్త పొడి చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు కృష్ణా నాయక్, మునిరాజు నాయక్, చంద్రబాబు నాయక్ ,పంచాయతీ కార్యదర్శి శర్మ తదితరులు పాల్గొన్నారు.



ఈ ఆటోను పరిశీలిస్తున్న ఎంపీడీవో లక్ష్మి కాంత్

# పంచాయతీ కార్మికులుకు నిత్యావసర సరుకుల పంపిణీ

**రామకుప్పం, డిసెంబర్ 24:**
మేజర్ పంచాయతీ కార్మికులుకు కిస్మిస్ కానుకగా నిత్యావసర వస్తువులను టిడిపి మండల అధ్యక్షుడు వెంకటరమణ పంపిణీ చేశారు. బుధవారం పంచాయతీ కార్యాలయంలో కార్మికులకు వస్త్రాలు, నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మురళి ,ఈవో సోమశేఖర్, వార్డు సభ్యులు చలపతి, శంకర్, మధు తదితరులు పాల్గొన్నారు.




పంచాయతీ కార్మికులకు నిత్యావసర వస్తువుల అందిస్తున్న వెంకటరమణ

# ముగిసిన యర్రగుడి మారెమ్మదేవర ఉత్సవం

## అమ్మవార్లకు ప్రత్యేక పూజలు... అర్ధరాత్రిలో అమ్మవారికి దున్నపోతు బలి... జన సంద్రమైన యర్రగుడి...

**బెళుగుప్ప, డిసెంబర్ 24:**
బెళుగుప్ప మండలం పరిధిలోని యర్రగుడి గ్రామ దేవత మారెమ్మ దేవర ఉత్సవాలు బుధవారం ఘనంగా ముగిశాయి.శ్రీ మారెమ్మ దేవత ఊరు దేవర ఉత్సవాల సందర్భంగా మంగళవారం,బుధవారం రెండు రోజులు సాంప్రదాయబద్ధంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, గ్రామంలో ప్రజలు బోనాలు సమర్పించారు. మంగళవారం అర్ధరాత్రి అమ్మవారికి గ్రామస్తులు సమక్షంలో ప్రత్యేక పూజలతో దున్నపోతును బలి ఇచ్చారు. అనంతరం బుధవారం ఉదయం గ్రామంలో బంధువులు,స్నేహితులు తదితరులతో యర్రగుడి గ్రామం జనసంద్రమయింది. అమ్మవారి ఆలయ ప్రాంగణం వద్ద వివిధ రకాల దుకాణాలు ఏర్పాటు చేయడంతో ప్రజలు కొనుగోలు చేశారు. ఊరు దేవర సందర్భంగా గ్రామంలో ఎటువంటి హింసాత్మక సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ శివ, ట్రైనీ ఎస్సై మహేష్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.



అమ్మవారికి దున్నపోతును బలి ఇస్తున్న దృశ్యం



యర్రగుడి గ్రామంలో ఊరు దేవర సందర్భంగా మారెమ్మ, దేవమ్మ అమ్మవార్లను ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం..

# నెల్లూరు జిల్లాలోనే కొనసాగించండి

**మంత్రి ఆనంతో రాపూరు మండల ప్రజల మొర.**

**నెల్లూరు, డిసెంబర్ 24:**
మళ్ళీ విభజన పేరుతో రాపూరు,కలువాయి,సైదాపురం మండలాలను తిరుపతి జిల్లాలో విలీనం చేసేలా...రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ రద్దు చేయాలని విన్నవిస్తూ రాపూరు మండల జాయింట్ యాక్షన్ కమిటీ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి క్యాంప్ కార్యాలయం వద్దకు రాత్రి పెద్ద ఎత్తున చేరుకొని నిరసన తెలిపారు. తమ బిడ్డల భవిష్యత్తును, కుటుంబాల భవితను పరిరక్షించాలని .రాపూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,ఇతర అన్ని వర్గాల నేతలు కలిసి విన్నపాన్ని అంద చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసు కెళ్తామని తప్పక న్యాయం జరిగేలా కృషి చేస్తామని వారికి ఈ సందర్భంగా మంత్రి ఆనం వారికి హామీ ఇచ్చారు. రాపూరుతో తమ కుటుంబ అనుబంధం ఎవరూ విడదీయలేరని కొంత మంది రాజకీయ స్వార్థంతో ప్రజలను మభ్యపెట్టే ఉపన్యాసాలు ఎవరూ నమ్మరని...మూడు మండలాల ప్రజలకు స్థానిక శాసన సభ్యులు కురుగొండ్ల రామకృష్ణ గారితో కలిసి న్యాయం జరిగేలా అన్ని సమస్యలను తప్పక సమిష్టిగా పరిష్కరిస్తామన్నారు.



శివ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మడకశిరకు బయలుదేరిన నాయకులు కార్యకర్తలు.

# మాల్యంలో మురికి నీటి సమస్య పరిష్కరించండి

## మండల బిజెపి నేతలు..

**కనేకల్, డిసెంబర్ 24:**
మండల పరిధిలోని మాల్యం గ్రామంలో కొలువై ఉన్న సుంకులమ్మ గుడి దగ్గర బీసీ కాలనీ నందు మురికి నీరు వదులుతున్నారని దాన్ని అరికట్టాలని కనేకల్ మండలం బీజేపీ అధ్యక్షుడు కురబ తిప్పేస్వామి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో ఏవో చిక్కన్నకు వినతిపత్రం అందించారు. మురికి నీరు గ్రామస్తులు వదలడం వల్ల ఆ నీరు రోడ్లపైకి వచ్చి ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని పైగా వాతావరణ కాలుష్యం దోమలు విచ్చలవిడిగా పెరుగుతూ వ్యాధిన బారున పడే పరిస్థితిలో ఉన్నాయని వీటిని అరికట్టాలని గత ఏడవే వినతిపత్రం అందించినప్పటికీ ఇంతవరకు పరిష్కరించలేదని. ఏడాది అవుతున్న ఇప్పటివరకు ఒక సమస్యను పరిష్కరించకపోవడంతో అధికారుల పనితీరు అధ్వానంగా ఉందని గ్రామస్తులు ప్రభుత్వంపై సైతం చెడ్డ పేరు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా సభ్యులు మాల్యం విజయకుమార్,చిక్కన్న నాగరాజు తదితరులు పాల్గొన్నారు



తాసిల్దార్ కార్యాలయంలో ఏవో చిక్కన్నకు వినతిపత్రం అందిస్తున్న బిజెపి నాయకులు



మాల్యం గ్రామంలో రోడ్డుపైకి వచ్చిన మురికి నీటిని పరిశీలిస్తున్న మండల బిజెపి నాయకులు

# మడకశిరకు తరలి వెళ్లిన టిడిపి శ్రేణులు

**తెలుగు యువత ఉపాధ్యక్షుడు కే. శివకుమార్ యాదవ్..**

**అమరాపురం డిసెంబర్ 24.**



పురం పార్లమెంటు అధ్యక్షులుగా నియామకం పొంది మొట్టమొదటిసారిగా వస్తున్న మడకశిర ఎమ్మెల్యే ,టిటిడి పాలకమండలి సభ్యులు, శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజు కు అమరాపురం , పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కె. శివ కుమార్ యాదవ్, ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు వాహనాలలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ నుండి మడకశిరకు తరలి వెళ్లి పూలమాలలతో స్వాగతం పలికారు. దేశం పార్టీ నాయకులు నరసింహప్ప, ఎంజీరప్ప , మంజునాథ్ మోంతేష్ నాగరాజు. బాబు.. మైనార్టీ తాలూకా ఉపాధ్యక్షులు ఇదాయిత్, సాదిక్, రఫీక్ ,రహంతుల్లా, వసీం, దాదు, మాలింగప్ప, శివ, తంబి ఎంజైరప్ప (మేనేజర్) నిషాద్ , బేల్దారి నాగరాజు, మద్దనకుంట నాగరాజు, ధనుంజయ, నాగోనపల్లి మంజునాథ్ ఆటో రంగనాథ్, కొత్తూరు రాజు మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యులు. శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజుకు అభినందనలు తెలిపారు. భారీ ర్యాలీలో పాల్గొన్నారు.



వాహనాలలో బయలుదేరుతున్న దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు

# పంపనూరు దేవాలయం హుండీ లెక్కింపు

**ఆత్మకూరు, డిసెంబర్ 24:**
ఆత్మకూరు మండలం పంపనూరు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం హుండీ లెక్కింపు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి బి. బాబు ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్ పర్యవేక్షణలో ఆలయ ఛైర్మెన్, పాలక మండలి సమక్షంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. మూడు మాసాలకు గాను రూ.20,20,954 నగదు లభించింది. 6 గ్రాముల 300 మిల్లీ గ్రాములు బంగారం, 3 కేజీల 600 గ్రాముల వెండి భక్తులు కానుకల రూపంలో హుండీలో సమర్పించారని ఈవో బాబు, పాలకమండలి చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది, భ్రమరాంబ సేవా సమితి సభ్యులు, ఆత్మకూరు పోలీస్ సిబ్బంది, ఆత్మకూరు స్టేట్ బ్యాంకు సిబ్బంది, మరియు గ్రామ పెద్దలు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



పంపనూరు ఆలయంలో హుండీ ఆభరణాలు లెక్కిస్తున్న దృశ్యం



పంపనూరు ఆలయంలో హుండీ లెక్కిస్తున్న దృశ్యం

# ఎమ్మెల్యే ప్రశాంతమ్మ ఆధ్వర్యంలో బ్రిడ్జి నిర్మాణానికి టెండర్లు

## ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి

**నెల్లూరు (ఇందుకూరుపేట), డిసెంబర్ 24:**
ఇటీవల ఇందుకూరుపేట మండలంలోని ఆరో మైలు(యాగర్ల సెంటర్) వద్ద వరుసగా ప్రమాదాలు చోటు చేసుకోవడంపై కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరిస్తున్నట్లు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు ఏకొల్లు పవన్ రెడ్డి అన్నారు. కొన్ని సాంకేతిక ఇబ్బందుల వల్ల ఇక్కడ బ్రిడ్జి నిర్మాణం ఆలస్యం అయినట్లు చెప్పారు. ఇప్పుడు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ తొలిదశలోనే సమస్యను గుర్తించారన్నారు. చాలా కష్టతరమైన రోడ్డును సాధించగలిగారని, త్వరలోనే టెండర్లు పిలిచి త్వరితగతిన బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభం అయ్యేలా కృషి చేస్తున్నారని చెప్పారు.ఈ మధ్య డైవర్షన్ మరియు లైటింగ్ కోసం సొంత నిధులతో ప్రొటెక్షన్ బారికేడ్లు ఏర్పాటు చేయించారని, అయితే ఇటీవల వర్షాలు, వరద వల్ల బారికేడ్లు దెబ్బతిన్నాయని వివరించారు. గత ప్రభుత్వంలో బ్రిడ్జికి పడిన రంధ్రం, డైవర్షన్ రోడ్ కు ఏ ఎన్ని నెలలు పట్టిందో అప్పుడు పని చేసినవారే ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. అద ృష్టవశాత్తు ఇక్కడ ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని, అవగాహన లేకుండా మాట్లాడుతున్న వారు ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. బ్రిడ్జి పనులు



యాగర్ల సెంటర్ వద్ద ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న పవన్ కుమార్ రెడ్డి తదితరులు



యాగర్ల సెంటర్ వద్ద ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్న పవన్ కుమార్ రెడ్డి తదితరులు

ప్రారంభించే వరకు సరైన భద్రత ప్రమాణాలు పాటించాలని బుధవారం పరిశీలనకు వచ్చిన ఆర్ అండ్ బి,ఇరిగేషన్ అధికారులు, పోలీసు శాఖ వారిని కోరామని ఆయన చెప్పారు.

# చేనేత కార్మికులకు ముద్రా రుణాలు అందించాలి

## చేనేత ఏడికి వినతిపతం.. జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీలూరి రుషింగప్ప..


**పెద్దపప్పూరు, డిసెంబర్ 24:**
చేనేత కార్మికులకు ముద్రా రుణాలు అందించాలని జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీలూరి రుషింగప్ప కోరారు. ఈ మేరకు పెద్దపప్పూరు మండల కేంద్రంలోని రామకోటి కాలనీ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ పరిధి చేనేత, జౌళి శాఖ ఏ డి వరప్రసాద్‌కి వినతిపత్రం అందించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు నీలూరి రుషింగప్ప మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా చేనేత కార్మికులు వృత్తిని నమ్ముకుని జీవిస్తున్నారన్నారు. అయితే కార్మికులు తయారు చేసిన వస్త్రాలకు గిట్టుబాటు గాక చాలా ఇబ్బందులు పడుతూ అప్పులు చేసి ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు ఐదు లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా అందించాలని, చేనేతలకు ప్రభుత్వ పథకాలు ముద్రా పథకం కింద రుణాలు మంజూరు చేసి రాయితీ అందించాలని, చేనేత వస్త్రాలపై జి ఎస్ టి తొలగించాలని అలాగే నూతన సహకార సంఘాలు ఏర్పాటు చేయాలని ,నూలు సిల్క్ రాయితీ అందించి చేనేత కార్మికుల కు మూడు సెంట్లు స్థలము కేటాయించి పక్కా గృహం, వర్క్ షెడ్లు మంజూరు చేసి నేతన్న నేస్తం పథకం కింద ఇరవై ఐదు వేల వేల రూపాయలు వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు కార్మికులు చింత సూర్యనారాయణ. చింతా కుమార్ చందా చితంబరి. పాల్గొన్నారు.



చేనేత ఏడికి వినతిపత్రం అందిస్తున్న నేతలు



చేనేత ఏడికి వినతిపత్రం అందిస్తున్న నేతలు




## ఆఖరికి సావే సచ్చిపోయింది మైసా

నాయికా ప్రధానమైన కథలకు కేరాఫ్‌గా మారిపోతున్నారు రష్మిక. 'ది గర్ల్‌ఫ్రెండ్' తర్వాత ఆమె ప్రధాన పాత్రధారిగా తెరకెక్కుతున్న మరో చిత్రం 'మైసా'. రవీంద్ర పుల్లె దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. తాజాగా ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు . బ్యాక్‌గ్రౌండ్‌లో డైలాగులతో రష్మిక పాత్రను పరిచయం చేశారు. 'నా బిడ్డ ఊపిరి మోయలేక అగ్గే బూడిదైంది. నా బిడ్డను సంపలేక.. ఆఖరికి సావే సచ్చిపోయింది' అనే డైలాగులు ఆసక్తి కలిగిస్తున్నాయి. ప్రతీకారం తీర్చుకునే 'మైసా' పాత్రలో రష్మిక నటిస్తున్నట్లు గ్లింప్స్ ఆధారంగా తెలుస్తోంది. 'ది గర్ల్ ఫ్రెండ్' చిత్రంలో అమాయకమైన యువతిగా ఆకట్టుకున్న నేషనల్ క్రష్ రష్మిక మందన్న, ఇప్పుడు తన నెక్స్ మూవీ 'మైసా' కోసం వెరైటీ అవతారంలో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.తాజాగా విడుదలైన యాక్షన్ గ్లింప్స్ సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. ఈ గ్లింప్స్‌లో రష్మిక కనిపించిన విధానం ఆమె కెరీర్‌లోనే తొలిసారి అని చెప్పాలి. ఒళ్లంతా రక్తం, తెగిపోయిన చేతి బేడీలు, చేతిలో గన్, కళ్లలో రగిలే కోపం? ఒక గిరిజన తిరుగుబాటు యువతిగా ఆమె ప్రెజెన్స్ ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇప్పటివరకు రొమాంటిక్, ఫీల్ గుడ్, కమర్షియల్ పాత్రలతో అభిమానులను మెప్పించిన రష్మిక, ఈసారి పూర్తిగా రెబల్ యాక్షన్ మోడ్‌లోకి మారిపోయింది. గ్లింప్స్‌లో వినిపించే వాయిస్ ఓవర్ పాత్రలోని గాంభీర్యాన్ని మరింత పెంచగా, సంగీత దర్శకుడు జేక్స్ బిజోయ్ అందించిన పవర్‌ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ యాక్షన్ సీక్వెన్స్‌లకు ప్రాణం పోసింది. ప్రతి ఫ్రేమ్‌లో ఇంటెన్సిటీ కనిపిస్తూ, 'మైసా' ఓ సాధారణ యాక్షన్ సినిమా కాదని ఈ గ్లింప్స్ స్పష్టంగా చెబుతోంది. 'మైసా' అంటే 'అమ్మ' అని అర్థం. గోండు గిరిజన తెగల నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ సినిమా, అన్యాయానికి ఎదురు నిలిచే ఓ సహజ నాయకురాలి కథగా ఉండనున్నట్లు తెలుస్తోంది. స్వేచ్ఛ, పోరాటం, భావోద్వేగాల మేళవింపుతో ఈ చిత్రాన్ని ఓ పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాగా మలుస్తున్నారు. రష్మికతో పాటు, 'పుష్ప 2'లో విలన్ పాత్రతో మెప్పించిన తారక్ పొన్నప్ప కీలక పాత్రలో నటిస్తున్నారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా, పలు భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా విడుదలైన యాక్షన్ గ్లింప్స్‌తోనే 'మైసా'పై అంచనాలు భారీగా పెరిగాయి. రష్మిక కెరీర్‌లోనే అత్యంత ఫెరోషియస్, ఇంటెన్స్ పాత్రగా ఇది నిలవనుందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# షూటింగ్ విరామంలో ఫ్యామిలీతో మహేశ్‌బాబు

సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా, కుటుంబానికి సమయం కేటాయించడంలో ఎప్పుడూ ముందుంటారన్న విషయం మరోసారి రుజువైంది. ఈ మంగళవారం మహేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి సరదాగా గడిపారు. దీనికి సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. షూటింగ్ హడావిడి లేకుండా పూర్తిగా రిలాక్స్డ్ మూడ్‌లో కనిపిస్తున్న మహేష్ లుక్ అభిమానులను ఆకట్టుకుంటోంది. వైరల్ అవుతున్న ఫోటోల్లో మహేష్ బాబు చాలా సింపుల్ అయినప్పటికీ స్టైలిష్‌గా కనిపించారు. వైట్ షర్ట్, జీన్స్, తలపై క్యాప్‌తో క్యాజువల్ లుక్‌లో ఉన్న మహేష్ ముఖంలో చిరునవ్వు స్పష్టంగా కనిపిస్తోంది. కుటుంబంతో కలిసి గడిపే ఈ క్షణాలు ఆయనకు ఎంత రిలీఫ్ ఇస్తాయో ఆ ఫోటోలు చూస్తేనే అర్థమవుతోంది. ఎలాంటి ఆర్భాటాలు లేకుండా, పూర్తిగా సాదాసీదాగా ఈ ఫ్యామిలీ గ్యాదరింగ్ జరిగింది. ఈ ఫ్యామిలీ రీయూనియన్‌లో మహేష్ సతీమణి నమ్రతా శిరోద్కర్, సోదరీమణులు మంజుల ఘట్టమనేని, పద్మావతి ఘట్టమనేని సందడి చేశారు. అలాగే మంజుల భర్త సంజయ్ స్వరూప్, మేనల్లుళ్లు అశోక్ గల్లా, భారతి ఘట్టమనేని కూడా ఈ గ్యాదరింగ్‌లో పాల్గొన్నారు. అందరూ కలిసి దిగిన ఫోటోలు అభిమానులకు కన్నుల పండుగలా మారాయి. అయితే ఈ ఫుల్ హౌస్ సెలబ్రేషన్‌లో ఇద్దరు ముఖ్యమైన వ్యక్తులు మాత్రం కనిపించలేదు. వారే మహేష్ బాబు పిల్లలు గౌతమ్, సితార. గౌతమ్ ప్రస్తుతం ఉన్నత చదువుల కోసం అమెరికాలో ఉండటంతో ఈ గ్యాదరింగ్‌కు రాలేకపోయాడని సమాచారం.
అలాగే సితార కూడా తన వ్యక్తిగత పనుల్లో బిజీగా ఉండటంతో ఈ ఫ్యామిలీ మీట్‌కు దూరంగా ఉన్నట్లు తెలుస్తోంది. వీరిద్దరూ ఉంటే ఈ వేడుక మరింత ప్రత్యేకంగా ఉండేదని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.



# అఖండ -2 మేకింగ్ వీడియో విడుదల



బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో వచ్చిన చిత్రం 'అఖండ 2' ఈ సినిమాలోని కొన్ని పవర్‌ఫుల్ సన్నివేశాలను జార్జియాలో రూపొందించారు. తాజాగా ఆ యాక్షన్ సన్నివేశాలకు సంబంధించి మేకింగ్ వీడియోను చిత్రబృందం విడుదల చేసింది. ప్రస్తుతం ఈ సినిమా థియేటర్‌లో విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. 'అఖండ 2: తాండవం' భారీ అంచనాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే తొలి ఆట నుంచే మిక్స్‌డ్ టాక్‌ను ఎదుర్కొన్న ఈ సినిమా, ఆ తర్వాత నెగటివ్ జోన్‌లోకి వెళ్లడంతో బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ప్రభావం చూపలేకపోయింది. తొలి వారంలోనే తీవ్ర తడబాటుకు గురైన ఈ చిత్రం, చివరకు డిజాస్టర్ దిశగా అడుగులు వేస్తోందని ట్రేడ్ వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాయి. 'అఖండ' సినిమా ఘన విజయం సాధించడంతో, దానికి సీక్వెల్‌గా వచ్చిన 'అఖండ 2'పై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. దాంతో ఈ సినిమా థియేట్రికల్ బిజినెస్ కూడా భారీగా జరిగింది.
తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక, తమిళనాడు, మలయాళం, హిందీ భాషలు, ఓవర్సీస్ మార్కెట్ కలిపి రూ.103 కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్ నమోదైంది. ప్రస్తుత పరిస్థితుల్లో సినిమా భారీ నష్టాలతో ముగిసే అవకాశం ఉందని అంచనా. 'అఖండ 2' బాక్సాఫీస్ పరంగా నిరాశపరిచినా, నందమూరి బాలకృష్ణ తన 50 ఏళ్ల సినీ కెరీర్‌లో తొలిసారి 100 కోట్ల గ్రాస్ మైలురాయిని అధిగమించారు. డిజాస్టర్ టాక్ వచ్చిన సినిమాతో కూడా ఈ స్థాయి వసూళ్లు సాధించడం విశేషమని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. తాజాగా సినిమాపై మరింత ఆసక్తి పెంచేందుకు మేకర్స్ అఖండ 2 మేకింగ్ వీడియో విడుదల చేశారు. ఇందులో బాలయ్య యాక్షన్ సీన్స్, బోయపాటి డైరెక్షన్, లొకేషన్ ఇవన్నీ కూడా ప్రేక్షకులని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. ఇందులోని పవర్ ఫుల్ యాక్షన్ సీన్స్‌ని జార్జియాలో రూపొందింగా, ఇవి అలరిస్తున్నాయి.

# నేటివిటీకి దగ్గరగా దండోరా కథ

నేడు విడుదల కానున్న చిత్రం శివాజీ, నవదీప్, బిందు మాధవి, రాహుల్ రామకృష్ణ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'దండోరా' మురళీకాంత్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా 25న గురువారం ప్రేక్షకుల ముందుకురానుంది. తాజాగా ఈ మూవీ సెన్సార్ పూర్తి చేసుకుంది. 2.16 గంటల నిడివితో 'దండోరా' ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనికి యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసిన సెన్సార్ బోర్డు చిత్ర బృందానికి 15 మార్పులు సూచించింది. ఇందులో వాడిన కొన్ని అసభ్య పదాలను కచ్చితంగా తొలగించాలని ఆదేశించింది. అలాగే సినిమా ప్రారంభంలో వాయిస్ ఓవర్‌తో ఇందులోని పాత్రలు కల్పితమని పేర్కొంటూ గమనిక ఇవ్వాలని సూచించింది. కొన్ని సన్నివేశాలను బ్లర్ చేయాలని ఆదేశించింది. విడుదల నేపథ్యంలో తాజాగా దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. మలయాళంలో ఎక్కువ కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలొస్తుంటాయి. అలా మన దగ్గర ఎందుకు రావనే ఆలోచనల్లో నుంచి ఈ కథ రాసుకున్నట్లు తెలిపారు. 'అందరూ టీజర్, పాటలు చూసి దీన్ని 'బలగం'తో పోలుస్తున్నారు. నిజానికి దానికి, దీనికి ఏ పోలిక లేదు. వ్యక్తి చనిపోయిన తర్వాత నుంచి ఆ శవాన్ని ఖననం చేసేవరకు ఈ కథ ఉంటుంది. ఆ శవాన్ని పూడ్చనీయకుండా ఓ ఊరి వాళ్లు ఎందుకు అడ్డుకున్నారు? అసలు ఆ ఊరి సమస్య ఏంటి? దానికి పరిష్కారం దొరికిందా? లేదా? అనే అంశాలతో దీన్ని రూపొందించాం' అని చెప్పారు.




Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.